29 . 09. 2025

# వెలుతురు

VELTHURU TELUGU DAILY

సోమవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 122 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## వైశ్య రక్షక్ ఆధ్వర్యంలో చలో శ్రీ నవశక్తి దుర్గామాత పాదయాత్రను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు,

**పాదయాత్ర లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్**

ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 28:
వైశ్య రక్షక్ ఆధ్వర్యంలో చలో శ్రీ నవశక్తి దుర్గామాత పాదయాత్రను ఆదివారం

## భవిష్యత్ తరలా కోసమే

# ఫ్యూచర్ సిటీ

## రంగారెడ్డి జిల్లాలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయానికి శంకుస్థాపన

## పదేళ్లు సమయం ఇవ్వండి.. న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా..

ప్రపంచంలోని ఫార్చ్యూన్ 500 కంపెనీలు తెలంగాణలోని భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి కార్యకలాపాలను నిర్వహించుకునేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు వెల్లడించారు. ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో ప్రస్తుతం 85 కంపెనీలు హైదరాబాద్‌లో తమ కార్యాలయాలను స్థాపించాయని, భవిష్యత్తులో మిగతా కంపెనీలన్నీ ఇక్కడ తమ కార్యాలయాలను ఏర్పాటు చేసుకునేలా భారత్ ఫ్యూచర్ సిటీని అగ్రశ్రేణి నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులో భాగంగా ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ FCDA భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేశారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు, సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**ప్రాజెక్ట్‌పై వస్తున్న విమర్శలను ఖండించిన ముఖ్యమంత్రి**

**ఇది తన వ్యక్తిగత ఆస్తుల కోసం కాదని, భవిష్యత్ తరాల కోసమేనని స్పష్టీకరణ**



హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 28:
ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రాధికార సంస్థ భవనంతో పాటు కొంగరకలాన్ నుంచి ఆమనగల్ వరకు ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్ -1 నిర్మాణానికి కూడా ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు భూమి పూజ చేశారు. ఫ్యూచర్ సిటీ నమూనా చిత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ.. "సింగరేణి సంస్థ కార్పొరేట్ గ్లోబల్ కార్యాలయం కోసం ఫ్యూచర్ సిటీలో 10 ఎకరాలు కేటాయిస్తున్నాం. 2026 డిసెంబర్ నాటికి సింగరేణి కార్యాలయ నిర్మాణం పూర్తి కావాలి. ఈరోజు శంకుస్థాపన చేసిన ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవనం డిసెంబర్ నాటికి పూర్తి కావాలి. దీని



సమీపంలోనే నిర్మిస్తున్న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కూడా డిసెంబర్ లో ప్రారంభించుకుంటాం. అప్పుడు నెలకు మూడుసార్లు

## మూసీ నదిని అభివృద్ధి చేసి తీరుతాం

## పునరుద్ధరించిన చారిత్రక బతుకమ్మ కుంట ప్రారంభోత్సవం

**మూసీ పరివాహకంలో ఉన్న పేదలకు అన్యాయం చేయం**

**నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతాం**

**బతుకమ్మకుంట ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి**





మూసీ నదిని మురికి కూపంగా వదిలేయం.. కచ్చితంగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. ఇదే సమయంలో నదీ పరివాహకంలో ఇళ్లు కోల్పోయిన పేదవారికి అన్యాయం చేయమని.. వారికి ప్రత్యామ్నాయం చూపుతామని ఆయన స్పష్టం చేశారు.



రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేటలో భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ (FCDA) భవనం, గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్-1 నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమం.

ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు







## 2026 ఫిబ్రవరిలో హైదరాబాద్ - విజయవాడ 8 లేన్ల రహదారి పనులు ప్రారంభం

- హైదరాబాద్ నుండి విజయవాడ రెండు గంటల్లో చేరుకునేలా అధునాతన టెక్నాలజీతో యాక్సిడెంట్ ఫ్రీ రహదారి నిర్మాణం
- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి
- భారత్ ఫ్యూచర్ సిటీ నుండి అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు కూడా త్వరలో...

## 29 న సరూర్ నగర్ స్టేడియంలో మహా బతుకమ్మ

- గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించే దిశగా 10 వేల మందితో బతుకమ్మ వేడుక
- హాజరుకానున్న మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క



**ఆర్టీసీ కొత్త డిపో నిర్మాణం, బస్ స్టేషన్ అప్‌గ్రేడేషన్, పునరుద్ధరణ, బస్ స్టేషన్ల ఆధునీకరణ కోసం 108.02 కోట్లు మంజూరు చేస్తూ పరిపాలన అనుమతులు**

- మంత్రి పొన్నం ప్రభాకర్

# గ్రామీణాభివృద్ధి శాఖలో భారీ అవినీతి



హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 28:
పంచాయితీ రాజ్ ఈ ఎన్సీ అశోక్ పై అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాధ్యతలు తీసుకున్న పదిహేను రోజుల్లోనే పీఎంజీఎస్ వై నిధుల్లో భారీగా కమిషన్లు అందుకున్నట్లు డిపార్ట్మెంట్ అధికారులు చెప్తున్నారు. సెంట్రల్ షేర్ డెబ్భై స్టేట్ షేర్ యాభై గా వచ్చిన దాదాపు నూట ఇరవై కోట్ల రూపాయలలో భారీగా కమిషన్ తీసుకుని రూల్స్ పాటించ కుండా ,సీనియారిటీని పట్టించుకోకుండా , విధానాలను పక్కన పెట్టి తమకు నచ్చిన వారికే బిల్లులు క్లియర్ చేసినట్లు ప్రధానమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి సహకారం అందించిన మరో అధికారి బడ్జెట్ ఆఫీస్ సూపర్ఇన్టెండెంట్ ప్రభాకర్. నష్టపోయిన కాంట్రాక్టర్లు నిలదీస్తే మంత్రి ఆదేశాలతొనే ఇదంతా చేసినట్లు ఈఎన్సీ చెప్పడం శోషణీయం. ఏసిబి , ఎన్ఫోర్స్ మెంట్ విజిలెన్స్ సుమటోగా తీసుకోని వర్క్ బిల్లులలో జరిగిన అవినీతి అక్రమాలను వెలికి తీయాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లాల నుండి వచ్చిన సీనియార్టీలను పక్కన పెట్టి అర్హత లేని వాళ్లకు బిల్లులు క్లియర్ చేసినట్లు తెలుస్తోంది. అశోక్ బాధ్యతలు తీసుకున్నప్పటి ఇప్పటివరకు ఎనిమిది వందల ఫైళ్లు పెండింగ్ లో పెట్టిన ఘనుడు ఈఎన్సీ అంటున్నారు ఉద్యోగులు. ఇక శాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న ప్రినిసిపల్ సెక్రెటరి శ్రీదర్ డిపార్ట్మెంట్ ను ఒక్కరోజు రివ్యూ చేసిన దాఖలు లేవు. తనకు ఇష్టం లేని శాఖలో బాధ్యతలు నిర్వర్తించడం కష్టంగా ఉందని అయన సన్నిహితుల వద్ద చెపుతున్నట్లు పిఆర్ డిపార్ట్మెంట్ లో చర్చ జరుగుతుంది. ఉద్యోగులు ఎవరు కలిసేందుకు వచ్చిన అనుమతి లేదంటూ చిర్రు బుర్రు లాడుతున్నారట.ఇక యాం ప్రాజెక్టు ఊసే లేదు. పూర్తిగా గాలికి వదిలేసారు. మానిటరింగ్ లేదు.టెక్నీకల్ గా ప్రాజెక్టు ను పట్టించుకున్న పాపాన పోలేదు అంటున్నారు ఇంజనీర్లు. ఓ వైపు స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం రెడీ అవుతుంటే ఇంకోవైపు శాఖ మంత్రి నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారట. డిపార్ట్మెంట్ డబ్బుతో రిటైర్మెంట్ ఫంక్షన్ పేరిట భారీగా ఖజానాకు గండి కొట్టారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.అన్ని జిల్లాల నుండి ఈఈలు,ఎస్ఈ ల నుండి రిటైర్మెంట్ ఫేర్వెల్ ఫంక్షన్ కోసం డబ్బులు డిమాండ్ చేసిట్లు సొంత శాఖ వారే ప్రచారం చేస్తున్నారు.అశోక్ ఈఎన్సీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి డిపార్ట్మెంట్ లో జరిగిన అంశాలపై రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ పెట్టేందుకు శాఖను నమ్ముకొని ఉన్న కాంట్రాక్టర్లు కోరుతున్నారని వినికిడి.

## ముగిసిన సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ సమావేశం

- అస్వస్థతతో ఉన్న పవన్‌ను హైదరాబాద్‌లోని నివాసంలో పరామర్శించిన సీఎం చంద్రబాబు
- వైరల్ జ్వరం, దీర్ఘకాలిక బ్రాంకైటిస్‌తో బాధపడుతున్నట్లు వివరించిన ఉప ముఖ్యమంత్రి
- విజయవంతమైన మెగా డీఎస్సీపై సీఎంకు పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు
- అక్టోబర్ 4న ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా కార్యక్రమంపై ఇరువురి మధ్య చర్చ
- ప్రధాని మోదీ రాష్ట్ర పర్యటన, జీఎస్టీ రోడ్ షోపైనా మంతనాలు
- ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని పవన్‌కు ముఖ్యమంత్రి సూచన

అమరావతి వెలుతురు సెప్టెంబర్ 28:
ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను

వెలుతురు

## వైశ్య రక్షక్ ఆధ్వర్యంలో చలో శ్రీ నవశక్తి దుర్గామాత పాదయాత్రను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు,



సాయంత్రం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, పాదయాత్రకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆదిలాబాద్ పట్టణం శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆలయం నుంచి పాదయాత్రను ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రారంభించారు అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాషాయ జెండాలను చేతపట్టుకుని భక్తులు పాదయాత్రలో పాల్గొనగా.. జై మాతాజీ నినాదాలతో ప్రధాన వీధులు మారుమోగాయి. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు బిజెపి నాయకులు లాలా మన్న రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## 2026 ఫిబ్రవరిలో హైదరాబాద్ - విజయవాడ 8 లేన్ల రహదారి పనులు ప్రారంభం

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 28:**

హైదరాబాద్ – విజయవాడ (NH65)జాతీయ రహదారి 8లేన్ విస్తరణకు టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకొని 2026 ఫిబ్రవరిలో పనులు ప్రారంభం కానున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నుండి విజయవాడ జాతీయ రహదారి నిత్యం రద్దీగా ఉండడమే కాకుండా యాక్సిడెంట్స్ ఎక్కువ జరుగుతున్న రహదారుల్లో ఒకటని మంత్రి అన్నారు. ఇప్పటికే 17 బ్లాక్ స్పాట్స్ గుర్తించి ఫ్లై ఓవర్లు నిర్మిస్తున్నామని చెప్పారు. ఇటీవల ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసినప్పుడు ఈ అంశాన్ని గుర్తు చేశానని చెప్పారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు యాక్సిడెంట్ ఫ్రీ రహదారిని అందుబాటులోకి తేనున్నామని,అధునాతన టెక్నాలజీతో,పూర్తి నాణ్యతతో హైదరాబాద్ నుండి విజయవాడ కు రోడ్ నిర్మించబోతున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈ 8 వరుసల రహదారి పనులు పూర్తి ఐతే హైదరాబాద్ నుండి విజయవాడకు కేవలం 2 గంటల్లో చేరుకోవచ్చని మంత్రి పేర్కొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుండి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి 230 కి.మీ గ్రీన్ ఫీల్డ్ హైవే పట్ల కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పూర్తి సానుకూలంగా ఉన్నట్లు మంత్రి వెల్లడించారు. డిపిఆర్ ఎస్టిమేట్స్ త్వరలో పూర్తి కానున్నాయని,గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి వేగంగా అడుగులు ముందుకు పడుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే కారిడార్ తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో గేమ్ చేంజర్ గా నిలవబోతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.ం

## 29 న సరూర్ నగర్ స్టేడియంలో మహా బతుకమ్మ

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 28:**

బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా దతెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో బతుకమ్మ కీర్తిని ప్రపంచానికి చాటేలా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నెల 29న సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్‌లోని సరూర్ నగర్ స్టేడియంలో పదివేల మంది మహిళల సమక్షంలో అతి భారీ స్థాయిలో బతుకమ్మ వేడుకలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్తమానికి మంత్రులు జూపల్లికృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, హాజరుకానున్నారు

## ఆర్టీసీ కొత్త డిపో నిర్మాణం, బస్ స్టేషన్ అప్‌గ్రేడేషన్, పునరుద్ధరణ, బస్ స్టేషన్ల ఆధునీకరణ కోసం 108.02 కోట్లు మంజూరు చేస్తూ పరిపాలన అనుమతులు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 28:**

రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యార్థం కోసం తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం.. ఆర్టీసీ కొత్త డిపో నిర్మాణం, బస్ స్టేషన్ అప్‌గ్రేడేషన్, పునరుద్ధరణ, బస్ స్టేషన్ల ఆధునీకరణ కోసం 108.02 కోట్లు మంజూరు చేస్తూ పరిపాలన అనుమతులు పరిపాలన అనుమతులు బాగంగా

1. మద్దూల్ బస్ స్టేషన్
2. నాగర్ కర్నూల్ బస్ డిపో
3. మహబూబ్ నగర్ బస్ స్టేషన్
4. రెగొండ బస్ స్టేషన్
5. వేములవాడ బస్ స్టేషన్
6. గంగాధర బస్ స్టేషన్
7. నిజామాబాద్ బస్ స్టేషన్
8. ఘన్‌పూర్ బస్ స్టేషన్
9. పాల్వంచ బస్ స్టేషన్
10. మునుగోడు బస్ స్టేషన్
11. చండూర్ బస్ స్టేషన్
12. చౌటుప్పల్ బస్ స్టేషన్
13. లీజా బస్ స్టేషన్
14. వనపర్తి బస్ స్టేషన్
15. పెబ్బెర్ బస్ స్టేషన్
16. కొల్లాపూర్ బస్ స్టేషన్
17. పెంట్లవెల్లి బస్ స్టేషన్
18. దమ్మపేట బస్ స్టేషన్

19 మండలపల్లి బస్ స్టేషన్

20. అశ్వరావుపేట బస్ డిపో
21. హుస్నాబాద్ బస్ డిపో
22. కథలాపూర్ బస్ స్టేషన్
23. గోదావరిఖని బస్ స్టేషన్
24. గూడూరు బస్ స్టేషన్
25. మర్రిగూడ బస్ స్టేషన్
26. నెక్కొండ బస్ స్టేషన్
27. నర్సంపేట బస్ స్టేషన్
28. వలిగొండ బస్ స్టేషన్
29. నర్సంపేట బస్ స్టేషన్ (గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ షాపింగ్ కాంప్లెక్స్)
30. నెక్కొండ బస్ స్టేషన్ (షాపింగ్ కాంప్లెక్స్)

పైన పేర్కొన్న మంజూరు దృష్ట్యా, ఆమోదించబడిన పనుల అమలుకు అవసరమైన అన్ని చర్యలను ప్రారంభించి, చేపట్టాలని సివిల్ ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించడం జరిగింది.. గత 10 సంవత్సరాలు ఆర్టీసీ నిర్వీర్యం అయి ఇబ్బందుల నుండి మహా లక్ష్మీ పథకం ద్వారా నూతన బస్సుల కొనుగోలు ,కొత్త బస్సు డిపోల ఏర్పాటు ,బస్ స్టేషన్ ల అభివృద్ధి ఆధునీకరణ చేయడం ఉద్యోగుల సంక్షేమం పై ఆర్టీసీ దృష్టి సారించింది.సంస్థ పరిరక్షణ ,ప్రయాణికుల భద్రత ,ఉద్యోగుల సంక్షేమం మూడు విధానాలతో ఆర్టీసీ మరింత ముందుకు పోతుంది.

## ముగిసిన సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ సమావేశం

ముఖ్యమంత్రి చంద్రబాబు పరామర్శించారు. వైరల్ జ్వరంతో బాధపడుతున్న పవన్‌ను ఆయన హైదరాబాద్‌లోని నివాసంలో ఆదివారం మధ్యాహ్నం కలుసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిని చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జ్వరం తీవ్రత తగ్గిందని, అయితే ఎడతెరిపి లేకుండా వస్తున్న దగ్గు ఇబ్బంది పెడుతోందని పవన్ ముఖ్యమంత్రికి వివరించారు. వైద్య పరీక్షల అనంతరం, దీర్ఘకాలిక బ్రాంకైటిస్ కారణంగానే దగ్గు, గొంతు నొప్పి వస్తున్నట్లు వైద్యులు నిర్ధారించారని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు... పవన్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సమావేశంలో కేవలం ఆరోగ్య విషయాలే కాకుండా, రాష్ట్ర పరిపాలనకు సంబంధించిన పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించుకున్నారు. ఇటీవల విజయవంతంగా నిర్వహించిన మెగా డీఎస్సీ ద్వారా ఒకేసారి 15,941 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించడంపై పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ నియామక పత్రాలు అందించే కార్యక్రమం ద్వారా యువతలో గొప్ప మనోధైర్యాన్ని, స్ఫూర్తిని నింపారని అన్నారు. అనంతరం, అక్టోబర్ 4న విజయవాడలో నిర్వహించనున్న 'ఆటో డ్రైవర్ల సేవలో...' కార్యక్రమం గురించి చర్చించారు. 'స్త్రీ శక్తి' పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా అమలు చేస్తున్నామని, దీనివల్ల ఆటో డ్రైవర్లు నష్టపోకూడదనే ఉద్దేశంతో, వారికి రూ.15,000 ఆర్థిక భరోసా అందించే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చంద్రబాబు వివరించారు. ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయం కచ్చితంగా అందరి మన్ననలు పొందుతుందని పవన్ విశ్వాసం వ్యక్తం చేశారు. అదేవిధంగా, అక్టోబర్ 16న ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటనను విజయవంతం చేయడంపై కూడా ఇరువురు నేతలు మాట్లాడుకున్నారు. జీఎస్టీ సంస్కరణలపై ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న రోడ్ షో ప్రణాళికల గురించి కూడా ఈ భేటీలో ప్రస్తావనకు వచ్చింది.


# భవిష్యత్ తరలా కోసమే ఫ్యూచర్ సిటీ



తాను ఇక్కడికి వస్తా. భవిష్యత్తు కార్యక్రమాలన్నీ ఇక్కడి నుంచే తీసుకుందాం. గతంలో కులీకుతుబ్ షాహీలు, నిజాం నవాబులు, గత పాలకులు ప్రణాళికా బద్ధంగా నగర అభివృద్ధికి పునాదులు వేసినట్టుగానే భవిష్యత్ తరాల కోసం ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేపట్టాం. భారత దేశమే కాకుండా ప్రపంచం గర్వించే ఒక గొప్ప సిటీని నిర్మిస్తాం. గడిచిన 70 ఏళ్లుగా న్యూయార్క్, సింగపూర్, టోక్యో, దుబాయ్ నగరాలను చూసొచ్చామని.. అలా ఇంకెంత కాలం చెప్పుకుంటాం. న్యూయార్క్ లో ఉన్న వారు సైతం ఫ్యూచర్ సిటీ చూసొచ్చామని చెప్పుకునే తీరుగా దీన్ని తీర్చిదిద్దుతాం. ఎగుమతి, దిగుమతి వ్యాపార కార్యకలాపాల కోసం పోర్టుతో అనుసంధానం చేయడానికి ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా మచిలీపట్నం వరకు 12 వరుసల్లో గ్రీన్ ఫీల్డ్ హైవే రాబోతోంది. అలాగే ఇక్కడి నుంచి వయా అమరావతి – చెన్నై వరకు బుల్లెట్ ట్రైన్ నిర్మాణానికి కేంద్రం అంగీకరించింది. ఇక్కడి నుంచి శ్రీశైలం వరకు వంద మీటర్ల వెడల్పుతో రోడ్డు వేసుకుంటున్నాం. దాంతో పాటు బెంగుళూరుకు బుల్లెట్ ట్రైన్ కోసం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాం. ఫ్యూచర్ సిటీకి సంబంధించి ఈ అభివృద్ధికి సంబంధించిన ప్రణాళిక క్రమంలో భూములు కోల్పోతున్న కొంతమందికి నష్టం, కష్టం వచ్చి ఉండొచ్చు. ప్రభుత్వం అర్థం చేసుకుని ఆదుకుంటుంది. తగిన పరిహారం ఇవ్వడమే కాకుండా ఫ్యూచర్ సిటీలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. చిన్నచిన్న సమస్యలు పరిష్కరించు కుందాం. నేనెవరికీ అన్యాయం చేయను. న్యాయంగా పరిష్కరించుకుని ముందుకు వెళదాం. ఇండ్ల పట్టాలు ఇవ్వాలని చెప్పాం. ఇందిరమ్మ ఇండ్లు, ఏటీసీ, ఆసుపత్రి ఇవ్వాలని ఇప్పటికే సూచన చేశా. ప్రభుత్వం ఉదారంగా వ్యవహరిస్తుంది" అని వివరించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ దసరా పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు.

# పునరుద్ధరించిన చారిత్రక బతుకమ్మ కుంట ప్రారంభోత్సవం







ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి బతుకమ్మకుంటను ప్రారంభించి మాట్లాడారు. మూసీ అభివృద్ధిలో పరీవాహక నియోజకవర్గ ప్రజలంతా సహకరించాలని కోరారు. మూసీ పరీవాహక ప్రాంతాల్లో పేదలను గుర్తించి.. వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలను సూచించాల్సిందిగా వేదికపైనే అధికారులను ఆదేశించారు. ఈ బాధ్యతను నగర ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అప్పగించారు. మూసీ పొడుగునా ఉన్న నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కూడా ఇందుకు సహకరించాలని కోరారు.

**భారీ వర్షాలను తట్టుకునేలా..**

నగరంలో కేవలం 2 సెంటీమీటర్ల వర్షపాతానికి సరిపడా డ్రైనేజీ వ్యవస్థ ఉందని.. ప్రస్తుతం వాతావరణంలో చాలా మార్పులు వచ్చాయని.. కేవలం గంటా, రెండు గంటల వ్యవధిలో దాదాపు 40 సెంటీమీటర్ల వర్షపాతం నమోదౌతోందని సీఎం చెప్పారు. ఈ నేపథ్యంలో గొలుసుకట్టు చెరువుల ఆవశ్యకత ఎంతో ఉందని అన్నారు. చెరువుల అనుసంధానంతో వరద ముప్పు నుంచి నగరాన్ని కాపాడగలమన్నారు. చెరువులను చెరబడితే తాట తీస్తామని హెచ్చరించారు. నగరానికి మంచి భవిష్యత్తు ఇవ్వాలనే ఆలోచనతోనే హైడ్రా పేరిట కొత్త వ్యవస్థను తీసుకువచ్చామన్నారు. అయితే హైడ్రా ఏర్పాటు చేసినపుడు కొంతమందికి అర్థం కాలేదు.. మరి కొందరికి అర్థమైనా కబ్జాలను కాపాడుకునే క్రమంలో లేనిపోని ఆరోపణలు, విమర్శలు చేశారు. ఆ విమర్శలన్నిటికీ సమాధానమే బతుకమ్మ కుంట అని ముఖ్యమంత్రి చెప్పారు.

**అంబర్‌పేటలో అన్ని కార్యాలయాలూ ఒకే చోట..**

అంబర్‌పేట నియోజకవర్గంలో మినీ సచివాలయం మాదిరి.. అన్నిప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట ఉండేలా నిర్మాణాలు చేపడతామని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డిగారు అన్నారు. ఇక్కడ ప్రభుత్వ శాఖలకు చెందిన కార్యాయాలు ఏ ఒక్కటీ లేదని స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చెబితే ఆశ్చర్యమేసిందన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధికి వెంకటేశ్ మాదిరి నగరంలోని అన్నినియోజకవర్గ శాసనసభ్యులు ముందుకు రావాలన్నారు. బతుకమ్మకుంట అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి. హనుమంతరావు చేసిన కృషిని కొనియాడారు. ఈ కుంటకు ఆయన పేరు పెట్టాలని స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సూచన మేరకు తప్పనిసరిగా వీహెచ్ ఆర్ బతుకమ్మకుంట అని నామకరణం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కొంతమంది కబ్జాదారులు మాయమాటలు చెప్పి మోసగిస్తే.. పేదలు బలి కావద్దని ముఖ్యమంత్రి సూచించారు. తక్కువ ధరకు వస్తుందని ఎవరూ ప్రభుత్వ భూములు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు, చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నభూములు కొనవద్దన్నారు. పేదల పేరిట ఇళ్లు నిర్మించి తర్వాత అమ్ముకునే ముఠానాయకులున్నారని.. వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

**మాది ప్రజా ప్రభుత్వం..**

ప్రజలెవరినీ మేం కష్టపెట్టం.. పేదలకు అండగా నిలబడతామని సీఎం చెప్పారు. అంతకు ముందు రంగనాథ్ గారు మాట్లాడుతూ హైడ్రా కార్యక్రమాలను వివరించారు. బతుకమ్మ కుంట చెరువు అభివృద్ధిలో అనేక సవాళ్లు ఎదురైనప్పటికీ వాటిని అధిగమించి సుందరంగా తీర్చిదిద్దామన్నారు. ఒకప్పుడు ముళ్ల పొదలతో అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా.. కబ్జాలచెరలో ఉన్న బతుకమ్మకుంటను సీఎం దిశానిర్దేశంతో అభివృద్ధి చేశామన్నారు. మొత్తం 16 ఎకరాలుండగా.. ఇప్పటికే చాలావరకు నివాస ప్రాంతాలు వచ్చేయగా.. మిగిలిన 5.15 ఎకరాలలో చెరువును అభివృద్ధి చేశామని తెలిపారు. మొదటి విడతగా చేపట్టిన 6 చెరువుల పునరుద్ధరణలో భాగంగా బతుకమ్మకుంట మొదటిదని.. త్వరలో మరిన్నిటిని తీర్చిదిద్దుతామని చెప్పారు. చెరువును అభివృద్ధి చేసే క్రమంలో నివాసాల జోలికి వెళ్లలేదన్నారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, సీతక్క, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో పాటు పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేటలో భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ (FCDA) భవనం, గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్-1 నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమం.



హాజరైన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు. భారత్ ఫ్యూచర్ సిటీలో శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మంచి సంకల్పంతో తలపెట్టిన ఈ భారత్ ఫ్యూచర్ సిటీ ప్రారంభోత్సవానికి వరుణదేవుడు కూడా సహకరించాడు. చాలా మంది కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారు.. నోటికొచ్చింది మాట్లాడుతున్నారు ఇక్కడ నాకేదో భూములు ఉన్నాయని.. అందుకే ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారు ఇది నా కోసమో, నా కుటుంబం కోసమో కాదు.. భవిష్యత్ తరాల భవిష్యత్తు కోసం ఆనాడు కులీకుతుబ్ షా హైదరాబాద్ నగరానికి అంకురార్పణ చేశారు నిజాం కాలంలో సికింద్రాబాద్ ను అభివృద్ధి చేశారు.. ఆ తరువాత ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్, సిలికాన్ వ్యాలీ అభివృద్ధి జరిగింది గతం నుంచి మనం నేర్చుకోవలసింది ఎంతో ఉంది. మన భవిష్యత్ తరాల కోసం ఫ్యూచర్ సిటీని నిర్మించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచ నగరాలు భారత్ ఫ్యూచర్ సిటీ గురించి చర్చించుకునేలా నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం ఒక గొప్ప నగరాన్ని నిర్మించడానికి ఉండాల్సిన అర్హతలన్నీ భారత్ ఫ్యూచర్ సిటీకి ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో పోర్టు లేని రాష్ట్రం తెలంగాణ ఒక్కటే ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీ పట్నం గ్రీన్ ఫీల్డ్ హైవేలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేసుకోబోతున్నాం ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి వరకు బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్ లైన్ ఏర్పాటు చేయబోతున్నాం రాబోయే పదేళ్లలో ప్రపంచంలో ఉండే ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఈ భారత్ ఫ్యూచర్ సిటీలో ఉండాలన్నదే మా లక్ష్యం. ఫ్యూచర్ సిటీని ఒక గొప్ప నగరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోంది. ఇందుకు మీ అందరి సహకారం ఉండాలి.. చిన్నచిన్న సమస్యలు ఉంటే పరిష్కరించుకుందాం. ప్రభుత్వం ఉదారంగా మిమ్మల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉంది. నేను కూర్చుని మీ సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నా రాజకీయ పార్టీల ఉచ్చులో పడి కోర్టులకు వెళ్లి నష్టపోవద్దు.. తక్షణమే మీ సమస్యలను పరిష్కరించాలని మా అధికారులను ఆదేశిస్తున్న అందరికీ న్యాయం చేయాలనేదే మా ప్రయత్నం డిసెంబర్ నెలలో ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ భవనం, స్కిల్ యూనివర్సిటీని పూర్తి చేస్తాం అప్పుడు నెలకు మూడుసార్లు ఇక్కడికే వచ్చి ఇక్కడి నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తాం ప్రపంచంలో ఎవరు ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు వచ్చినా ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయంలోనే కూర్చుని మాట్లాడుతా ప్రపంచాన్ని ఇక్కడికే రప్పిస్తా.. సింగరేణి కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఇక్కడ పది ఎకరాలు కేటాయించాలని భట్టి, శ్రీధర్ బాబు కు సూచన చేస్తున్నా. 2026 డిసెంబర్ లోగా ఆ కార్యాలయ నిర్మాణం పూర్తిచేసుకునేలా చూడాలి





హైదరాబాద్ అంబర్ పేట్ లో సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు.

రూ. 539.23 కోట్లతో నగరంలోని వివిధ ప్రాంతాల్లో నిర్మించిన సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్స్ ను ప్రారంభించిన సీఎం

### ముఖ్యమంత్రి ప్రారంభించిన ఎస్టీపీల వివరాలు :

1. రూ. 319.43 కోట్లతో నిర్మించిన అంబర్ పేట్ & ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని 212.50 MLD సామర్థ్యం గల అంబర్ పేట్ ఎస్టీపీ.
2. రూ. 109.24 కోట్లతో నిర్మించిన రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని 64 %మీఁణ% సామర్థ్యం గల అత్తాపూర్ ఎస్టీపీ.
3. రూ. 44.46 కోట్లతో నిర్మించిన కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని 25 MLD సామర్థ్యం గల ముల్లకతువా ఎస్టీపీ.
4. రూ. 34.13 కోట్లతో నిర్మించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 14 MLD సామర్థ్యం గల శివాలయ నగర్ ఎస్టీపీ.
5. రూ. 13 కోట్లతో నిర్మించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 10 MLD సామర్థ్యం గల వెన్నలగడ్డ ఎస్టీపీ.
6. రూ. 18.97 కోట్లతో నిర్మించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని 07 MLD సామర్థ్యం గల పాలపిట్ట ఎస్టీపీ.

హైదరాబాద్ నగరంలో రూ. 3849.10 కోట్లతో కొత్తగా నిర్మించనున్న 39 STP లకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు.

ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన ఎస్టీపీల వివరాలు:

1. రూ. 1878.55 కోట్లతో ప్యాకేజీ-1 లో 16 ఎస్టీపీలు.
2. ?రూ. 1906.44 కోట్లతో ప్యాకేజీ-2 లో 22 ఎస్టీపీలు.
3. ?రూ. 64.11 కోట్లతో PPP మోడల్ లో ఒక ఎస్టీపీ.

## శ్రీ చండీ దేవత పూజ, పారాయణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ






**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 28:**
శరన్నవరాత్రి మహోత్సవాన్ని పురస్కరించుకుని ఏడో రోజు శ్రీ చండీ దేవత పూజ, పారాయణ కార్యక్రమం రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ప్రైవేట్ సెక్రటరీ సోమరాజు ఇంటి వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రివర్యులు కొండా సురేఖ విచ్చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ



**వరంగల్ వెలుతురు సెప్టెంబర్ 28:**
శ్రీ భద్రకాళీ దేవి శరన్నవరాత్ర మహోత్సవాలలో ఏడవ రోజు భవాని మాతగా అలంకరించిన భద్రకాళి అమ్మవారిని ఈరోజు సాయంకాలం దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి గారికి దేవాలయ చైర్మన్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, శ్రీమతి మోత్కూరు మయూరి, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ పాలడుగుల ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాసరావు, మూగ శ్రీనివాసరావు ఈవో రామల సునీత అర్చకులు శ్రీ భద్రకాళి శేషు పూర్ణకుంభం మంగళ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో మంత్రి కొండా సురేఖ కి అర్చకులు వేద పండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాలు బహూకరించి ప్రసాదములు అందజేశారు. అనంతరం దేవాలయంలో నిర్వహింపబడుతున్న సాంస్కృతిక కార్యక్రమాలలో చిన్నారులను అభినందించారు.

### బతుకమ్మ కుంట ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..



**హైదరాబాద్ వెలుతురు 28 సెప్టెంబర్:**
అంబర్పేటలో కనుమరుగైన ఏలనాటి బతుకమ్మ కుంట ను రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా సహకారంతో పునరుద్ధరించింది. సుమారుగా ఏడాది నుంచి బతుకమ్మ కుంటను పునరుద్ధరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేయగా.. బతుకమ్మ కుంట పునరుద్ధరణ బాధ్యతలు రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాకు అప్పగించగా.. అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ కోర్టు విభాగాల నుండి బతుకమ్మ కుంట ను పునరుద్ధరించింది హైడ్రా. సుమారు ఏడు కోట్ల 40 లక్షల రూపాయల వ్యయాన్ని ఖర్చు చేస్తూ బతుకమ్మ కుంట ను హైడ్రా పునరుద్ధరించింది. ఒకప్పుడు 14 ఎకరాలలో విస్తరించి ఉన్న బతుకమ్మ కుంట క్రమక్రమంగా పలు ఆక్రమణలకు గురై పూర్తిగా పరిస్థితికి చేరింది. బతుకమ్మ కుంట పునరుద్ధరణ చేపట్టేందుకు సుమారు 30 ఏళ్లుగా పోరాటం చేస్తున్న స్థానిక సీనియర్ కాంగ్రెస్ లీడర్ వి హనుమంతరావు ఫిర్యాదుతో రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ కుంట పునరుద్ధరణ బాధితులను అప్పజెప్పింది. నాటి నుంచి బతుకమ్మ కుంటకు సంబంధించిన పునరుద్ధరణ పనుల్లో భాగంగా హైడ్రా కమీషనర్ సర్వే నిర్వహించగా ఆక్రమణలు మినహా ప్రస్తుతం ఐదు ఎకరాల 14 గుంటల స్థలం మిగిలినట్టు సర్వే ఆధారంగా హైడ్రా గుర్తించింది. మొదట్లో బతుకమ్మ కుంట పునరుద్ధరణ చేపట్టేందుకు వచ్చిన హైడ్రాకు స్థానికులు వ్యతిరేకంగా నిలిచే ప్రయత్నం చేయడంతో పాటు వారి ఇళ్ళను హైడ్రా కూల్చివేస్తుందని భయాందోళనలు స్థానికులు వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్వయంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ బతుకమ్మ కుంట వద్దకు వచ్చి స్థానిక నివాసితులకు వారి యొక్క నివాసాలను ఎట్టి పరిస్థితుల్లో కూర్చోమని, కేవలం ఖాళీగా ఉన్న స్థలంలోనే కుంటలు అభివృద్ధి చేసి ఆ కుంటను కూడా ఆ బస్తీకి ఇచ్చేస్తామని తెలపడంతో భయాందోళన వీడిన స్థానికులు బతుకమ్మ కుంట పునరుద్ధరణకు సహకరించారు. దీంతో కేవలం నాలుగు నెలల కాలవ్యవధిలోని అత్యంత అధ్వానంగా ఉండే బతుకమ్మ కుంట స్థలంలో బతుకమ్మ కుంటలు పునరుద్ధరించారు. ఈ మేరకు పునరుద్ధరణ పనులు పూర్తవగా ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బతుకమ్మ కుంట ను ప్రారంభించారు. బతుకమ్మ కుంట అభివృద్ధి పనులనుబతుకమ్మ కుంట అభివృద్ధి పనులపై స్థానిక నివాసితులందరూ ఆనందం వ్యక్తం చేస్తూ హైడ్రా చర్యలను స్వాగతించారు. స్వయంగా రేవంత్ రెడ్డి ప్రారంభించిన బతుకమ్మ కుంట ఆవరణలో మహిళలంతా బతుకమ్మలను ఏర్పాటు చేసి ఆటపాటలతో ఆనందంగా సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మంత్రి సీతక్క సైతం స్థానిక మహిళలతో బతుకమ్మ ఆటలో పాల్గొని సందడి చేశారు. బతుకమ్మ కుంట అభివృద్ధిని చూసినా వారంతా హైడ్రా చర్యలను అభినందించారు. స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కోరిక మేరకు బతుకమ్మ కుంటకు వి హనుమంతరావు పేరుమీద వీహెచ్ ఆర్ బతుకమ్మ కుంట అనే నామకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించింది. ఈ బాధ్యతలను హైదరాబాద్ ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ కి అప్పగిస్తూ త్వరలోనే బతుకమ్మ కుంటకు వి.హెచ్.ఆర్ బతుకమ్మ కుంటగా నామకరణం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సీఎం ఆదేశాలతో స్థానిక హనుమంతరావు అభిమానులంతా ఆనందం వ్యక్తం చేశారు.

# ఆస్ట్రేలియాలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

- తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ క్వీన్స్ ల్యాండ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు
- ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, అసెంబ్లీ మీడియా అడ్వయిజరీ కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి







**ఆస్ట్రేలియా వెలుతురు సెప్టెంబర్ 28:**
తెలంగాణ సంప్రదాయాలు, సంస్కృతి ఉట్టిపడేలా ఆస్ట్రేలియా దేశంలో బతుకమ్మ సంబరాలు వైభవోపేతంగా జరిగాయి. తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ క్వీన్స్ ల్యాండ్ ఆధ్వర్యంలో బ్రిస్ బేన్ నగరంలో జరిగిన ఈ వేడుకలకు కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, తెలంగాణ అసెంబ్లీ మీడియా అడ్వయిజరీ కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అక్కడ నివసిస్తున్న తెలంగాణ వాసులే కాకుండా ఇతర ప్రవాసభారతీయులు వేడుకలకు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.... సప్తసముద్రాలు దాటి ఇతర దేశానికి వచ్చి నివసిస్తున్నా కూడా తెలంగాణ సంప్రదాయాలను పాటిస్తుండడం సంతోషంగా ఉందని తెలిపారు. బతుకమ్మ ఖ్యాతి ఖండాంతరాలు దాటడం తెలంగాణ సంస్కృతికి ఎంతో గర్వకారణమన్నారు. బతుకమ్మ, బోనాలతో పాటు ఇతర తెలంగాణ పండగలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. తెలంగాణ సంస్కృతిని పరిరక్షించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక చర్యలు తీసుకుంటున్నారని, బతుకమ్మ వంటి పండగల కోసం ప్రత్యేకంగా నిధులు విడుదల చేశారని పేర్కొన్నారు. చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ప్రాచీన సంస్కృతికి తెలంగాణ నిలయమని, అందులో నుంచి పుట్టుకొచ్చిన బతుకమ్మ వంటి వేడుకలకు ప్రపంచంలోనే తెలంగాణకు ప్రత్యేకమని తెలిపారు. అలాంటి ప్రత్యేక గుర్తుపు కలిగిన బతుకమ్మ వేడుకలను ఆస్ట్రేలియా వంటి దేశంలో ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. పంచంలోని ప్రతీ ప్రాంతానికి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు పరిచయం కావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సంబరాల్లో తెలంగాణ అసోసియేషన్ ఆప్ క్వీన్స్ ల్యాండ్ అధ్యక్షుడు నరేందర్ కుమార్ చొల్లూరి, ఉపధ్యక్షుడు మాధవ రెడ్డి గుర్రం, కార్యదర్శి దయాకర్ బచ్చు, అసోసియేషన్ ప్రతినిధులు ఉమేశ్ వంగపల్లి, సంతోష్ రావు ఏకే, విజయ నల్ల, శ్రీకళా రూపిరెడ్డి, ప్రియాంక కర్క, విజయ్ కోరబోయిన, ప్రేమలత వాసాల, విరించి రెడ్డి ఎక్కంటి, హరిత తన్నీరు, తదితరులు పాల్గొన్నారు.

**బతుకమ్మ సంబరాల్లో భాగంగా పర్యాటక ఎల్బీ**





**స్టేడియంలో బైక్, సైకిల్, స్కేటర్స్ ర్యాలీని జెండా ఊపీ ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు**
**సైకిలిస్ట్ తో కలిసి ర్యాలీలో పాల్గొన్న మంత్రి**





**ఎల్బీ స్టేడియం నుంచి ఎన్టీఆర్ స్టేడియం వరకు సాగిన ర్యాలీ**
**సంప్రదాయ వస్త్రధారణతో బుల్లెట్ ర్యాలీ లో పాల్గొన్న హైదరాబాద్ విమెన్ బైకర్స్**
**తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించి, టూరిజం ప్రమోషన్ లో భాగస్వాములు కావాలని మంత్రి జూపల్లి పిలుపు**
**ఎన్టీఆర్ స్టేడియంలో ర్యాలీలో పాల్గొన్న రైడర్స్ కు ప్రశంసా పత్రాలు అందజేసిన మంత్రి**
**ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ క్రాంతి వల్లూరు, తదితరులు పాల్గొన్నారు**
**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 28:**

# నాడు వరి వేస్తే ఉరి అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వరి సిరి అయింది

### పశుసంవర్ధక శాఖ, మత్స్య, డైరీ డెవలప్మెంట్, యువజన సర్వీసులు మరియు క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి



**అచ్చంపేట వెలుతురు సెప్టెంబర్ 28:**
అచ్చంపేట నియోజకవర్గంలోని మిట్టసదగోడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించిన పశుసంవర్ధక శాఖ,డైరీ డెవలప్మెంట్,క్రీడలు మరియు యువజన సర్వీసులు, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నమ్మి ఓటు వేశారు.కాబట్టే ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గ్రామంలో మొదటి దఫాగా 56 ఇళ్ల నిర్మాణం జరిగింది.గతంలో రాజశేఖర్ రెడ్డి హయంలో పార్టీలకు అతీతంగా అర్హులకు అందరికీ సంక్షేమ పథకాలు ఎలా ఇచ్చారో అలానే రేవంత్ హయంలో సంక్షేమ పథకాలు అర్హులందరికీ ఇవ్వడం జరుగుతుంది.నేను మాట ఇస్తున్న ఈ గ్రామంలో అర్హులకు అందరికీ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల ఇస్తుంది.ఇది నిరంతర ప్రక్రియ.ఒకసారి ప్రజలు ఆలోచించాలి.ఈ అచ్చంపేట నియోజకవర్గానికి 3500 ఇండ్లు అంటే దాదాపుగా 215 కోట్ల రూపాయలతో పేదవాళ్ళు ఇండ్లు నిర్మించుకున్నారంటే అది కాంగ్రెస్ సర్కార్ రేవంత్ రెడ్డి వల్లే సాధ్యం మర్చిపోవద్దు.కోటి మంది మహిళలు కోటీశ్వరులు చేయాలన్న రేవంత్ రెడ్డి సంకల్పించారు.అందులో భాగంగా ఈ ఊరి నుండి అచ్చంపేట అక్కడి పాలమూరు పోయినా అక్కడి నుండి పట్నం పోవాలన్న మహిళలకు ఉచిత బస్సు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది.ఉచిత విద్యుత్తో పాటు రాష్ట్రం అప్పుల కుప్పగా మారిన పేదవాడి సొంతింటి కల నిజం చేయాలి అని ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు నిధులు కేటాయిస్తున్నాం.సంక్షేమ అన్ని మహిళలకే ఎందుకు ఇస్తున్నాం అంటే మహిళలు ఇల్లు అడ్డగోలుగా ఖర్చు చేయకుండా ఇంటి అవసరాలకు ఉపయోగిస్తారు.ఇల్లు బాగుంటే ఉంటే ఊరుబాగుంటది,ఊరు బాగుంటే రాష్ట్రం బాగుంటది, రాష్ట్రం బాగుంటే దేశం బాగుంటది.గత ప్రభుత్వ పెద్దలు వరి వేస్తే ఉరి అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వరి సిరి అవుతుంది అన్నాం.ఆ విధంగానే వరి పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇచ్చి,500 బోనస్ ఇస్తున్నాం.కొనుగోలు చేసిన ధాన్యాన్ని అమ్మకుండా గతంలో ఏదో పండుగ వచ్చినప్పుడు సన్న బియ్యం అన్నం తినేవారు.అలా కాదు ప్రతిరోజూ పేదవాడు సన్నబియ్యంతో తినాలన్న ఆలోచనతో దేశంలో 29 రాష్ట్రాల్లో ఎక్కడ లేని విధంగా రేషన్ కార్డు ద్వారా ప్రతి పేదవాడికి సన్నబియ్యాన్ని ఇస్తున్నాం.అలాంటి ఆలోచన ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి నాయకత్వాన పని చేస్తున్న వంశన్నకు బలమైన శక్తినిచ్చి,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడ మీరు గెలిచి అన్ని సంక్షేమ పథకాలు అందరికీ అంది నియోజకవర్గంలో అభివృద్ధిలో దూసుకొనిపోవాలి.10 ఏళ్లు బి.ఆర్.ఎస్ పార్టీ కోసం పనిచేసిన ఈ మిట్టసదగోడు గ్రామవాసి యాదయ్యలా కాకూడదు. మనకోసం పని కోసం పని చేసే వాళ్ళని ఎన్నుకోవాలి.ఈ ఏళ్లలో ప్రతి ఒక్క అర్హునికి సంక్షేమ పథకాలు అందే బాధ్యత మాది అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి,కలెక్టర్, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు



## దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు....



**కూకట్ పల్లి సెప్టెంబర్ 28 వెలుతురు:**
శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని వెంకటేశ్వర్ నగర్ 34, 35 వ, బ్లాక్ లలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాల వద్ద కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ వేడుకలను పరిశీలించిన కంచనపల్లి నాగరాజు...



**కూకట్ పల్లి సెప్టెంబర్ 28 వెలుతురు:**
తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మ గా నిలిచే బతకమ్మ పండుగలో చివరి ఘట్టమైన పండుగ సద్దుల బతుకమ్మ అని కంచనపల్లి నాగరాజు అన్నారు. సోమవారం సద్దుల పండుగ సందర్భంగా ఐడియల్ చెరువు బతుకమ్మ ఆట ఆడే స్థలంతో పాటు చెరువుల్లో నిమజ్జనం స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ బతుకమ్మ వేడుకలకు కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరవుతున్నట్లు తెలిపారు.

## గ్రూప్-1లో అఖీల రెడ్డి విజయం...
# కొత్త తరం యువతకు స్ఫూర్తి

**- అఖీల రెడ్డిని సన్మానించిన జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్...**



**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 28:**



తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (TSPSC) నిర్వహించిన ప్రతిష్టాత్మక గ్రూప్–1 పరీక్షలో అఖీలా రెడ్డి ఘన విజయం సాధించారు. సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలంలోని మీర్జాపూర్ బి గ్రామానికి చెందిన హద్నూర్ %టూజూ% చైర్మన్ జగనాథ్ రెడ్డి కుమార్తె అయిన అఖీల, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (DSP) హోదాకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జహీరాబాద్ పార్లమెంటు సభ్యుడు సురేష్ కుమార్ శెట్కార్ ఆమెను ప్రత్యేకంగా కలసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అఖీల విజయాన్ని జిల్లా గర్వకారణంగా అభివర్ణించిన ఎంపీ... "ఇది గ్రామీణ యువతలో ఆశాజ్యోతి రగిలించేదిగా ఉంది. అఖీల లాంటి ప్రతిభావంతులు ప్రభుత్వ రంగ ఉద్యోగాల్లోకి రావడం అభినందనీయం" అని పేర్కొన్నారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో మెరుగైన అవకాశం లభించిందని ఎంపీ అన్నారు. "ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 500 మందికి పైగా అభ్యర్థులు గ్రూప్–1లో ఉద్యోగాలు సాధించారు. ఇది రేవంత్ రెడ్డి పాలనలో విద్యార్థులకు కలిగిన విశ్వాసానికి నిదర్శనం. గతంలో కేసీఆర్ పదేళ్ల పాలనలో ఒక్క గ్రూప్–1 ఉద్యోగం కూడా ఇవ్వలేకపోయారు" అని విమర్శించారు. అఖీల విజయానికి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## జహీరాబాద్‌లో భక్తిశ్రద్ధలతో
# నవరాత్రుల ఉత్సవాలు

**-పాల్గొన్న మాజీ ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే మాణిక్ రావు...**



**జహీరాబాద్ వెళితురు సెప్టెంబర్ 28:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో నవరాత్రులు ఎంతో భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంతో కొనసాగుతున్నాయి. ఎక్కెలి హిందూ ఉత్సవ సమితి %-% భవాని దీక్ష మండలి ఆధ్వర్యంలో డీసీఎంస్ కాంప్లెక్స్ ఆవరణలో నిర్వహించబడుతున్న ఈ ఉత్సవాలు ప్రతి రోజూ ప్రత్యేక పూజలు, పారాయణాలు, శోభాయాత్రలతో ఎంతో ఘనంగా జరుగుతున్నాయి. ఎడవ రోజు అమ్మవారు మహాచండికా పరమేశ్వరి రూపంలో అలంకరించబడి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణం జప, హోమ నాదాలతో మారుమోగింది. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.పట్టణమంతా దీపాలతో వెలిగిపోయింది. అన్ని వీధులు రంగవల్లులతో, లైటింగులతో కళకళలాడుతున్నాయి. మిగిలిన రోజుల ఉత్సవాల కోసం ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎమ్మెల్యేలు మాణిక్ రావు, మాజీ పార్లమెంట్ బీబీ పాటిల్, డీసీఎంస్ చైర్మన్ శివకుమార్, గుండప్ప, విజయ్ కుమార్, భాస్కర్, నౌబత్ జగన్, తదితరులు పాల్గొన్నారు

## దేవి కటాక్షంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి...

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...**



**కూకట్ పల్లి సెప్టెంబర్ 28 వెలుతురు:ద**
ఎంతో మహిమాన్వితమైన అమ్మవారిని భక్తితో సేవిస్తే కష్టాలు తొలిగిపోతాయని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బాలానగర్ డివిజన్ లోని పలు ఉత్సవ కమిటీల ఆహ్వానాల మేరకు మండపాలలో ఏర్పాటు చేసిన దుర్గమాత అమ్మవారిని దర్శించుకొని ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని సత్యం శ్రీరంగం చేతులమీదుగా ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దసరా నవరాత్రుల సందర్భంగా ప్రజలు ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా ఉత్సవాలను శ్రద్ధగా నిర్వహిస్తున్న తీరును అభినందించారు. స్థానిక యువత, కాలనీ వాసులు ఎంతో శ్రద్ధగా, భక్తి భావంతో మాత ఉత్సవాలను జరుపుకుంటున్న తీరు ప్రశంసనీయం అని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని, ప్రజలందరికీ ఐశ్వర్యం, ఆరోగ్యం, అభివృద్ధి కలగాలని తల్లిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుష్పా రెడ్డి, శితల్ రాజ్ పురోహిత్, మహేందర్, హేమంత్, శేఖర్ గజానంద్, అనీష్ రెడ్డి, శంకర్, శామ్యూల్, రాఖీ, కృపాకర్, సరోజ, ఎడ్ల రమేష్, ఎడ్ల మనోజ్, అనిల్, భాస్కర్, ప్రశాంత్, లడ్డు, కిషోర్, రాజేష్, అనురాధ, శిరీష, మౌనిక స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గినియార్పల్లి మాజి సర్పంచ్ నరసింహ రెడ్డి బీఆర్ఎస్‌లోకి చేరిక

**ఎమ్మెల్యే మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ సమక్షంలో పార్టీలోకి ప్రవేశం**

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 28:**
సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండలం గినియార్పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డి ఆదివారం బీజేపీ పార్టీకి రాజీనామా చేసి భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నరసింహ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే మాణిక్ రావు నేతృత్వంలోనే సాధ్యమని గ్రహించి, ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ప్రజల శ్రేయస్సే తనకు ముఖ్యమని, గులాబీ జెండా కింద పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ, "ప్రజల విశ్వాసమే మా బలం. పార్టీలో చేరుతున్న ప్రతి నాయకుడు అభివృద్ధికి భాగస్వామిగా మారుతున్నారని, కేసీఆర్ ని మళ్లీ ముఖ్యమంత్రి చేయాలన్నది ప్రజల సంకల్పం," అని అన్నారు. డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ మాట్లాడుతూ, "బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు వెళ్లింది. గ్రామ స్థాయిలో నెమ్మదిగా పార్టీలోకి కొత్త నాయకులు చేరడం



సానుకూల పరిణామం," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, రైల్వే బోర్డు మెంబర్ షేక్ ఫరీద్, ఝరసంగం మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేశం, మాజి కేతకీ సంగమేశ్వర ఆలయ చైర్మన్ నరసింహ గౌడ్, మాజి మండల అధ్యక్షుడు బొగ్గుల సంగమేశ్వర్, మండల మాజి సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం


**స్థానిక సంస్థల ఎన్నికలపై సమీక్ష, నేతల నుంచి దిశానిర్దేశం...**



**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 28:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో అన్ని మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ కార్యాచరణ, ప్రచార వ్యూహాలపై చర్చించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్ మాట్లాడుతూ... "ఎవరికైనా టికెట్ వచ్చినా సమిష్టిగా కృషి చేసి అభ్యర్థిని గెలిపించుకోవాలి. ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజలకు తెలియజేయాలి. వారి అబద్ధపు హామీలను బహిరంగం చేయాలి," అని పిలుపునిచ్చారు. "కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో తీవ్ర అవ్యవస్థ నెలకొంది. రైతులు, నేతన్నలు, ఆటో డ్రైవర్లు, నిరుద్యోగులు, విద్యార్థులు, సర్పంచులు సహా పలు వర్గాలు తీవ్రంగా నష్టపోయాయి. గురుకులాల్లో వరుస మరణాలు కలత కలిగిస్తున్నాయి," అని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక, తెలంగాణ రాష్ట్రం కోసం 14 ఏండ్ల పాటు పోరాడిన కేసీఆర్ గారు రాష్ట్రాన్ని కంటికిరెప్పలా కాపాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు సంక్షేమ పాలన అందించింది," అని నేతలు గుర్తు చేశారు. "కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే రాష్ట్రంలో తీవ్ర అసంతృప్తి వెల్లివిరిసింది. ఈ వాస్తవాలను ప్రచారం చేస్తూ బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి," అని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, పెంట రెడ్డి, రైల్వే బోర్డు మెంబర్ షేక్ ఫరీద్, మున్సిపల్ మాజీ చైర్మన్ తంజిం, మాజీ పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్, అలాగే జహీరాబాద్ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ, ఝరసంఘం మండల అధ్యక్షుడు వెంకటేశం మొగుడంపల్లి మండల అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, న్యాల్కల్ మండల అధ్యక్షుడు రవీందర్, కోహీర్ మండల అధ్యక్షుడు నర్సింలు, మాజీ జెడ్పీటీసీ స్వప్న భాస్కర్, మాజీ మండల అధ్యక్షులు నర్సింహ రెడ్డి, సంగమేశ్వర్, ఇతర మండల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రముఖ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు దిక్సూచి భారత ప్రధాని

**- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు**



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 28**
వెల్లంకి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు దివ్యాంగుల నాయకుడు డాక్టర్ ఎన్ అశోక్ . రాజకీయ రంగంలో దివ్యాంగుల పాత్ర అనే అంశంపై పరిశోధన చేయడం గొప్ప విషయం అని. ఇటీవలే డాక్టర్ అశోక్ గవర్నర్ తో పిహెచ్డి కాన్వకేషన్ అందుకని సమాజానికి ఆదర్శంగా నించాడని తెలుసుకున్న కాసం వెంకటేశ్వర్లు తను స్వయంగా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటిసారిగా వెల్లంకి గ్రామానికి వచ్చి దివ్యాంగుల ఆర్థిక పరిస్థితులు వివిధ అంశాలపై చర్చించాడు. భారతీయ జనతా పార్టీ దివ్యాంగులకు ఎప్పటికైనా అండగా ఉంటుందని, ప్రతి ఒక్కరు దివ్యాంగులను అభివృద్ధి చెందుటకు కృషి చేయాలని, కోరడం జరిగింది. డాక్టర్ అశోక్ ఏర్పాటు చేసిన బుద్ధ అంబేద్కర్ గ్రంథాలయాన్ని సందర్శించి, అశోక్ ను ప్రశంసించారు. సామాజిక కార్యక్రమాలు చేస్తూ ముందుకు పోతున్న విధానాన్ని సమాజం మరువదని. డాక్టర్ అశోక్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. డాక్టర్.అశోక్ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి దివ్యాంగులను అభివృద్ధి చేసి చరిత్రలో నిలిచిన గొప్ప నాయకుడని వారికోసం అహర్నిశలు కృషి చేశారని. భారతీయ దేశం ఇచ్చే అత్యున్నత పురస్కారాలు పద్మశ్రీలతో దివ్యాంగులకు ఇచ్చి దివ్యాంగులను పావనం చేశారని.అంత గొప్పగా ప్రధాని దివ్యాంగుల అభివృద్ధికి కృషి చేశాడని. భారతదేశంలోని దివ్యాంగులను చిన్న చూపు చూడొద్దని వారిని దేవతల రూపంలో చూడాలని వికలాంగులను దివ్యాంగులంగా మార్చిన ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు.నరేంద్ర మోడీ నాయకత్వంలో పి హెచ్ డి లో చేరిన ప్రతి దివ్యాంగ విద్యార్థికి ఫెలోషిప్ అందించి పరిశోధన విద్యార్థులందరిని గొప్ప స్థానంలో నిలబెట్టిన ప్రధానమంత్రి ని గుండెల్లో పెట్టుకొని గౌరవంగా దివ్యాంగులు పూజిస్తున్నారని తెలిపారు. గత వారం రోజుల క్రితం లేఖ రాసి కృతజ్ఞతలు తెలిపారని డాక్టర్అశోక్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ మొగలయ్య.దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైల నరసింహ. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు షాగ చంద్రశేఖర్ రెడ్డి. జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ. జిల్లా కార్యదర్శి వనం అంజయ్య. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బండ మాధవరెడ్డి మండల బిజెపి అధ్యక్షుడు నకరికంటి మహేష్. చెరుపెల్లి శ్రావణ్, మొగిలి రమేష్, గూడెల్లి దామోదర్,గంజి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని గవర్నర్ ఆమోదించాలి

**- బీసీ రిజర్వేషన్లను అడ్డుకుని రెడ్డిలు బీసీ వ్యతిరేకులుగా మారోద్దు**
**- బీసీ నేత లింగంగౌడ్**




**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 28:**
రాష్ట్ర అసెంబ్లీలో చేసిన బిసి రిజర్వేషన్ల చట్టాన్ని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఇప్పటికైనా ఆమోదించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ పెంచుతూ తీసుకువచ్చిన జీవో నెంబర్ 9ని సవాల్ చేస్తూ రెడ్డి జాగృతికి చెందిన నాయకులు హైకోర్టులో పిటిషన్ వేసి అడ్డుకోవాలని చూశారని బీసీల వైపు న్యాయం ఉంది కాబట్టే గౌరవ హైకోర్టు బీసీ రిజర్వేషన్ల విషయంలో జోక్యం చేసుకోలేదని అన్నారు.రాష్ట్ర గవర్నర్ కేంద్ర ప్రభుత్వ పరిధిలో పనిచేస్తున్నందున బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు తక్షణమే గవర్నర్ గారిని కలిసి బీసీ రిజర్వేషన్ల చట్టానికి ఆమోదించేలా కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు బీసీ రిజర్వేషన్లకు రాష్ట్ర అసెంబ్లీలో రెండుసార్లు మద్దతు పలికిన బిజెపి గవర్నర్ కలిసి బీసీ రిజర్వేషన్లను ఆమోదింపజేశాల కృషి చేయాలని అన్నారు.

## మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 28**
మండల కేంద్రంలో ఇటీవల గొర్ల రవి అని వ్యక్తి గుండెపోటుతో మరణించడంతో అతని కుటుంబానికి మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ ద్వారా వారి కుటుంబ సభ్యులకు 25 కేజీల బియ్యం 14 రకాల నిత్యవసర సరుకులు అందజేయడం జరిగిందని, ఫౌండేషన్ ముఖ్య సభ్యులు నీలం శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం తినే అన్నం ముద్దలో నాలుగు మెతుకులు పేదవారికి సహాయం చేయాలని లక్ష్యంతో మొదలైన ఫౌండేషన్ ద్వార నేటికీ 5,000 కుటుంబాలకు సహాయం అందజేయడం అలాగే ఫౌండేషన్ లో ఉన్న 800 ఎనిమిది వందల మంది సభ్యుల సహకారంతో 15 కుటుంబాలకు చిన్న తరహా కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధికి మార్గం చూపే ప్రయత్నం నిరంతరం చేస్తున్నామని, వీరి కుటుంబానికి ఫౌండేషన్ అండగా ఉంటూ పిల్లల చదువుల కొరకు కూడా మా ప్రయత్నం ఉంటుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు నోముల యాదగిరి,వేముల సైదులు, మేడి పృధ్వి ,భాష పాక వంశీ,నల్ల నవీన్ కుమార్ ,గోర్ల బుచ్చమ్మ , గీత తదితరు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆయుధాలు వదిలేస్తే పోలీసులు కాల్పులు జరపరు.. మావోయిస్టులకు అమిత్ షా సందేశం



**న్యూఢిల్లీ వెలుతురు సెప్టెంబర్ 28:**
శాంతిని కోరుకునేవారు తక్షణమే లొంగిపోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదివారం చెప్పారు. మావోయిస్టులు కాల్పుల విరమణను కోరుతున్నట్లు వార్తలు వచ్చిన నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ.. "ఇప్పటి వరకు జరిగినది తప్పు అంటూ ఓ లేఖ చక్కర్లు కొడుతున్నది. లొంగిపోవడానికి అంగీకరిస్తూ, కాల్పుల విరమణ జరగాలని కోరుతున్నట్లు దానిలో ఉంది.

## అమ్మవారి పూజలో పాల్గొన్న జె దశరథ్ దంపతులు

వెలుతురు, హైదరాబాద్ సెప్టెంబర్ 28 :





ప్రతి ఒక్కరూ దైవభక్తిని అలవర్చుకోవడంతో మానసిక ప్రశాంతత లభిస్తుం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి అన్నారు. సూర్య అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రుల సందర్భంగా నగరంలోని గాజుల రామరామంలో జరుగుతున్న అమ్మ వారి పూజ కార్యక్రమంలో అమ్మవా రి మండపాని సందర్శించి, అమ్మవా రికి ప్రత్యేక పూజలు నిర్వహించా రు. అనంతరం ఆయన మాట్లా డుతూ ప్రజలందరూ సుఖసం తోషాలతో పాడిపంటలతో సుఖసం తోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. నేటి యువత సామాజిక సేవకు సంబంధించి సేవతోపాటు ప్రజలు మధ్యతరగతి ప్రజలు అనేక రకాల ఇబ్బందులతో సతమతం అవుతున్నప్రజలకు ఆదుకొనే మానవత్వం అలవర్చుకోవాలని అన్నా రు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని భక్తులకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు నర్సింగ్ రావు, పవన్ కృష్ణతో పాటు భక్తులు పాల్గొన్నారు.

## ఆరుట్ల గ్రామంలో గుండెపోటుతో మృతిచెందిన విశ్వకర్మ సంఘంమాజీ మండలం అధ్యక్షుడు ఆందోజు నరసింహచారి

**- నరసింహచారి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**మంచాల వెలుతురు సెప్టెంబర్28:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో గుండెపోటుతో మరణించిన విశ్వకర్మ మాజీ మండలం అధ్యక్షుడు అందోజు నరసింహచారి మరణవార్త తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహచారి నివాసానికి చేరుకొని మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించిన మంచాల వ్యవసాయ సహకార బ్యాంక్ చైర్మన్,వెదిరె హన్మంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అనంతరం నరసింహచారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు ఈకార్యక్రమంలో ఆరుట్ల మాజీసర్పంచ్, సుంకరి పాండరినాథ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం కిసాన్,సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్, మాజీ ఎంపిటిసి కావలి శ్రీనివాస్ ముదిరాజ్ మాజీ సర్పంచ్ ఆనంగల్ల యాదయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు b రావుల భాష నాయకులు కంబాలపల్లి బుగ్గ రాములు గుడిమల్ల చంద్రయ్య ముదిరాజ్ అంతటి రాజుగౌడ్ మాధగోని జంగయ్యగౌడ్, మారగోని మాసయ్యగౌడ్ మార లక్ష్మణ్ మర సురేష్ మహమ్మద్ అశ్రాఫ్ రైనా ముదిరాజ్ రైన ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## భగత్ సింగ్ గొప్ప దేశభక్తుడు

**- బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు**



**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 28:**

బ్రిటీష్ వలసవాదులకు వ్యతిరేకంగా, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి, చిరునవ్వుతో ఉరి కంబాన్ని ముద్దాడిన భగత్ సింగ్ నిజమైన గొప్ప దేశభక్తుడని బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు అన్నారు. ఆదివారం భగత్ సింగ్ 118వ జయంతిని పురస్కరించుకుని పలువురు నేతలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భగత్సింగ్ స్ఫూర్తితో సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా ఉద్యమించి దేశ వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. దేశం కోసం అసమాన త్యాగాలు చేసిన భగత్ సింగ్ ఆశయాలను విద్యార్థులు, యువత స్ఫూర్తిగా తీసుకొని దేశాన్ని సామ్రాజ్యావాదులు, కార్పొరేట్ సంస్థల నుండి రక్షించాలని కోరారు. భారత దేశ అత్యున్నత పురస్కారం అయిన భారతరత్నను భగత్ సింగ్ కు ప్రదానం చేయడం ద్వారా భగత్ సింగ్ దేశానికి చేసిన అమూల్యమైన సహకారాన్ని గుర్తించాలని లక్ష్మణ్ రావు భారత ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శివసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎ.సుదర్శన్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు గౌట్ గణేష్, దత్తు పటేల్, దత్తాత్రేయ, మన్ను సింగ్, నన్ను సింగ్, దత్తా దాపురంగ్, గురు దయాల్ సింగ్, మహేష్ గౌడ్, అనిల్ కుమార్, విజయ్ గోవింద్ సింగ్. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పైడి జయరాజ్ 116వ జయంతి వేడుకలు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 28:**



భారతీయ వెండి తెరపై మొట్ట మొదటి 'యాక్షన్ హీరో' పైడి జైరాజ్ కావడం తెలంగాణకు గర్వ కారణమని, హిందీతో పాటు మరాఠీ , ఒరియా, బెంగాలి, పంజాబీ, కొంకణి, గుజరాతీ, మలయాళం సహా జాతీయ భాషల్లో దాదాపు 300 చిత్రాలకు పైగా నటించి భారతీయ సినిమా పరిశ్రమలో శిఖర సమానుడిగా నిలిచారని భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహా రెడ్డి అన్నారు. ఆయన 116వ జయంతి సందర్భంగా రవీంద్రభారతిలోని పైడి జైరాజ్ ప్రివ్యూ థియేటర్ లో ఆయన చిత్ర పటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



పైడి జయరాజ్ 1980లోనే దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారాన్ని పొందారని, మూకీ సినిమాల కాలంలోనే తెలంగాణ ప్రాంతం నుంచి ముంబైకి వెళ్లి ఆనాటి పృథ్వీరాజ్ కపూర్, శాంతారామ్,అశోక్ కుమార్ వంటి గొప్ప నటుల సరసన తనదైన ముద్రను వేసి తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగుర వేశారని గుర్తుకు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పైడి జయ్ రాజ్ కుటుంబ సభ్యులు కాసారం రమేష్, ఆకుల రవీందర్, శ్రీనివాస్, సుధీర్, మల్లం రమేష్, డా. విజయ్ కుమార్, పి. నర్సింలు, డా. ఖాజా పాషా తదితరులు పాల్గొన్నారు.

## రెనోవా హాస్పిటల్స్, లంగర్ హౌస్, ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని వాకథాన్ మరియు అవగాహన కార్యక్రమం







**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 28 2025:**

రెనోవా హాస్పిటల్స్, లంగర్ హౌస్, హైదరాబాద్‌లోని రెనోవా హాస్పిటల్స్ ఎదురుగా ఉన్న బాపుఘాట్‌లో ఈరోజు ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో 3 కి.మీ. నడకథాన్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు, ఆ తర్వాత గుండె ఆరోగ్యం మరియు నివారణ సంరక్షణపై అవగాహన సెషన్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టోలిచౌకి డివిజన్‌లోని గోల్కొండ ఏసీపీ శ్రీ సయ్యద్ ఫియాజ్ హాజరయ్యారు, ఆయన ఆరోగ్య చిట్కాలు మరియు పిల్లలకు మంచి తల్లిదండ్రుల ప్రాముఖ్యతపై స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమాన్ని రెనోవా హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ టి.వి. నాగేష్ మరియు రెనోవా హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ శివ కుమార్ నిర్వహించారు. డాక్టర్ ఆరిఫ్ హుస్సేన్ కూడా హాజరయ్యారు – సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ షోయబ్ అహ్మద్, నివారణ సంరక్షణ, అధిక బరువు శిక్షణ కంటే క్రమం తప్పకుండా కార్డియో వ్యాయామాలు మరియు యువకులలో గుండె జబ్బులు పెరుగుతున్న సంఘటనల అవసరాన్ని నొక్కి చెప్పారు. ఆరోగ్యకరమైన గుండెను కాపాడుకోవడానికి డాక్టర్ నగేష్ ఆచరణాత్మక ఆరోగ్య చిట్కాలను పంచుకోగా, అడ్మిన్ బృందం నుండి డాక్టర్ జబివుల్లా, గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం లో స్వీయ సంరక్షణ మరియు రోజువారీ జీవనశైలి దినచర్యల ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. ఈ చొరవకు బిజినెస్ డెవలప్‌మెంట్ HOD శ్రీ షేక్ మొహ్సిన్ నేతృత్వంలోని బిజినెస్ డెవలప్‌మెంట్ బృందం, శ్రీ సయ్యద్ లతీఫ్ ఖాద్రీ, శ్రీ ముష్తాక్, శ్రీ సుభాన్, శ్రీ ఘౌస్, శ్రీ ప్రమోద్, శ్రీ అరుణ్, శ్రీ పవన్ కళ్యాణ్ చారి మరియు శ్రీ పవన్ కళ్యాణ్ యాదవ్‌లతో పాటు చురుకుగా మద్దతు ఇచ్చారు. శ్రీ సంతోష్ బాబు యోగా శిక్షకులు , పార్క్ అసోసియేషన్ సభ్యులు మరియు వందలాది మంది ప్రజలు వాకథాన్‌లో పాల్గొన్నారు. ప్రపంచ హృదయ దినోత్సవాన్ని విజయవంతంగా జరుపుకోవడానికి గుర్తుగా, వారి గుండె ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని మరియు మొత్తం శ్రేయస్సును ప్రోత్సహించాలని పాల్గొన్న వారందరూ సమిష్టి ప్రతిజ్ఞతో కార్యక్రమం ముగిసింది.

## బీసీలు రాజ్యాధికార సాధనకై నడుం బిగించాలి

**మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్.**




**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 28:**

బీసీలు రాజ్యాధికార సాధన పోరాటానికి నడుం బిగించాలని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ అన్నారు.. ఆదివారం నాడు హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర ఐఏఎస్ ఆఫీసర్స్ ఇన్స్టిట్యూట్ లో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బిసి ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టి చిరంజీవులు రచించిన హిస్సా ఇజ్జత్



హుకుమత్ బీసీ రాజ్యాధికార సిద్ధాంతం పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజకీయ ఆర్థిక రంగంలో బీసీలు అణిచివేత గురవుతున్నారని వివరాలను గణంకాలతో సహా ఈ పుస్తకంలో పొందుపరిచారని ఆయన తెలిపారు. శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదన చారి మాట్లాడుతూ బీసీలు చైతన్య తెచ్చుకోని అధికారం కోసం హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాలలో పాటు కులంతో పాటు డబ్బు ప్రధాన పాత్ర పోషిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలు ఆర్థికంగా ఎదిగే విధంగా కృషి చేయాలని ఆర్థిక రంగంపై దృష్టి సారించాలని ఆయన కోరారు. మాజీ పార్లమెంటు సభ్యులు వి హనుమంతరావు మాట్లాడుతూ బీసీలకు రాజ్యాంగ రచన సమయంలో నుంచి ఇప్పటివరకు అన్యాయం జరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఎంపీ డా.,బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలకు ఉన్న విధంగా రాజ్యాంగంలో రిజర్వేషన్లు లేకపోవడం వల్ల చాలా నష్టపోయామని పేర్కొన్నారు. జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ వి. ఈశ్వరయ్య మాట్లాడుతూ బీసీలు రాజ్యాంగపరమైన పరిజ్ఞానం పెంచుకొని చట్టబద్ధమైన రిజర్వేషన్లు సాధించేందుకు పోరాటాలు చేయాలని సూచించారు. వకులాభరణం కృష్ణమోహన్ మాట్లాడుతూ నేటి తరానికి ఈ పుస్తకం మార్గదర్శకం చేస్తుందని చెప్పారు. జూలూరు గౌరీ శంకర్ మాట్లాడుతూ ఈ పుస్తకం రాజ్యాధికారానికి ఆయుధాలుగా మారుతుందని పేర్కొన్నారు. మాజీ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు మాట్లాడుతూ తాను ఎంతో అధ్యయనం చేసి ఈ పుస్తకం రాయడం జరిగిందని



బిసిలు ఈ పుస్తకాన్ని అధ్యయనం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి పూర్ణచంద్రరావు, బిసి పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగొని బాల్ రాజ్ గౌడ్ ,అయిలి వెంకన్న గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు గౌడ సంఘాల సమన్వయ కమిటీ,ప్రముఖ రచయిత సంగిశెట్టి శ్రీనివాస్, చామకూర రాజు, కె.వి గౌడ్, గుజ్జ సత్యం, ఎర్రమాద వెంకన్న, దుర్గయ్య గౌడ్, అంబాల నారాయణ గౌడ్ ,చెన్న శ్రీకాంత్, కర్నాటి మనోహర్, బొమ్మ రఘురాం నేత, సింగం నాగేశ్వర్ గౌడ్,లింగేష్ యాదవ్ నకిరెకంటి శ్రీనివాస్, కొండల్ గౌడ్, ఒంటెద్దు నరేందర్, కిరణ్ కుమార్, వసుమతి యాదవ్, గౌలికరు సోనీ, దాసు సురేష్, బైరు శేఖర్, అవ్వారు వేణు, కర్నాటి వెంకటేశం,పెద్ది జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## రచయిత గుర్రం జాషువా 130వ జయంతి వేడుకలు

**- గుర్రం జాషువా జయంతి వర్ధంతి వేడుకలు ప్రభుత్వాలు నిర్వహించాలి**

**- ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్**



**మంచాల వెలుతురు సెప్టెంబర్28:**


మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో రచయిత గుర్రం జాషువా 130వ జయంతి వేడుకలు ప్రజా సంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎంపీటీసీ చీరాల రమేష్ న్యాయవాది మంకు మురళి పెద్దలు మాడుగుల కృష్ణ గౌడ్ గుటిమల్ల చంద్రయ్య ముదిరాజ్ పున్నం రాము ఆనంగళ్ళ పరమేష్ జానీ పాషా కలిసి గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ మాట్లాడుతూ గుర్రం జాషు వా1895 సెప్టెంబర్ 28 గుంటూరు పల్నాడు జిల్లా వినుకొండలో జన్మించారు 1971జులై 24 మరణించారు అప్పటికి వయసు 76 సంవత్సరాలు ఒక ఎస్సీ లింగమ్మ ఒక బీసీ యాదవ కులంకు చెందిన గుర్రం వీరయ్య దంపతులకు జన్మించాడు చిన్నప్పటి నుండి అనేక అవమానాలు భరిస్తూ రచయితగా గబ్బిలం కవి కోకిల నవయుగ కవిగా విశ్వ కవిగా చక్రవర్తిగా రచనలు బిరుదులు ఉపాధ్యాయుడిగా రేడియో ప్రయుక్త రచనలు అభ్యుదయ భావాలు కలిగిన సాంప్రదాయ కవిగా వేదన భరిత అనుభవంతో జీవిత అనుభవంతో మానవ జీవితాన్ని వ్యాఖ్యానించిన కవి జాషువా జీవితం నుండి ఒక ఎమ్మెల్సీగా చట్టసభలో ఎన్నో అనుభవాలను తెలిపిన మహాకవి ఇలాంటి మహాకవి దళితుడైనందుకు ప్రభుత్వాలు జాషువా జయంతి కార్యక్రమాలు వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడంలేదు అన్నారు వెంటనే ప్రభుత్వాలు స్పందించి రచయిత కవి గుర్రం జాషువా జయంతి కార్యక్రమలు వర్ధంతి కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహించాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో నాయకులు చిందంజంగయ్య రైనా ముదిరాజ్, చిందం శ్రీశైలం పంబల దాసు దామర భూపాల్, చిందం మల్లేష్, సాతిరి శంకరయ్య కోరె శ్రీనివాస్, రావుల సైదులు కోరె జంగయ్య తదితరులు పాల్గొన్నారు



ఆదివారం రోజున తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం అవుతున్న బతుకమ్మ కుంటకు హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ డివిజన్లోని మహిళలతో పాటు కలిసి ప్రారంభించడానికి వెళ్లడం జరిగింది.
హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 28:

## అమ్మవారి కృపతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి...

**- జిల్లా గణేష్ నేత..**



**కూకట్ పల్లి సెప్టెంబర్ 28 వెలుతురు:**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో గల దత్తాత్రేయ కాలనీలోని దేవి శరన్నవరాత్రి ఉత్సవాల పురస్కరించుకొని యాదగిరి, శ్రవణ్ ల మిత్రబృందం ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత మండపంలో కొలువుదీరిన అమ్మవారిని బోయ కిషన్, దుర్గేష్ లతో కలిసి జిల్లా గణేష్ నేత దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ అమ్మవారి కృపతో ప్రజలందరికీ శుభాలు విజయాలు కలగాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రాంతంలో దేవి నవ రాత్రులతో పాటు మహిళలు అందరూ తీరొక్క పూలతో బతుకమ్మ సంబరాలు జరపటం అనవాహితిగా వస్తుందని రేపు జరగబోయే సద్దుల బతుకమ్మ పండుగకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవానిలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సినీ లెజెండ్ పైడి జైరాజ్ 116వ జయంతి

### జై తెలంగాణ ఫిలిం జేఏసీ చైర్మెన్ జైహింద్ గౌడ్ ఆధ్వర్యంలో

**ఉప్పల్ వెలుతురు సెప్టెంబర్ 28:**

ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కరీంనగర్ ముద్దు బిడ్డ సినీ లెజెండ్, 100 కు పైగా సినిమాలో హీరో,దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత జై తెలంగాణ ఫిల్మ్ జేఏసీ చైర్మన్ పంజాల జైహింద్ గౌడ్ ఆధ్వర్యంలో 16 సంవత్సరాల నుండి పైడి జైరాజ్ గారి జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు అభినందనలు తెలియజేశారు. పంజాల జైహింద్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పైడి జైరాజ్ గారి జయంతి అధికారికంగా నిర్వహించాలి జైరాజ్ విగ్రహం ట్యాంక్ బండ్, ఫిలింనగర్ లో ప్రతిష్టించాలి. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు ఒక థియేటర్ నిర్మాణం చేయాలి 50 రూపాయల టికెట్ పెట్టాలి, దీని ద్వారా సినిమా ఇండస్ట్రీని నమ్ముకున్న వారికి సినీ కార్మికులకు జీవన ఉపాధి లభిస్తుంది. తెలంగాణ ఫిలిం ఛాంబర్ ను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయాలి. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సభ అధ్యక్షుడు పంజాల



శ్రవణ్ కుమార్ గౌడ్, తెలంగాణ సినిమా వేదిక అధ్యక్షుడు రామ్ రెడ్డి, లారా, గుజ్జా రమేష్ బీసీ రాష్ట్ర నాయకుడు, ఉప్పల్ బిజెపి డివిజన్ అధ్యక్షుడు ఫణిందర్, విట్టల్, మల్లికార్జున్ గౌడ్,గజ్జల సత్యరాజ్ గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, రమణి, పోచయ్య అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం తుల్జా రెడ్డి, కోళ్ల ఈశ్వర్ ప్రసాద్ గౌడ్, రోజా, బంధారం రాజు గౌడ్, ఈడిగ చంద్రకాంత్ గౌడ్,గోపగోని రామ్ గౌడ్, వేణుమాధవ్, నితీష్ బాబు.

# బతుకమ్మ కోలాటాల మహిళలకు చీరల పంపిణీ



- చిలువేరు సమ్మయ్య గౌడ్

**మండల కేంద్రంలోని 3 గ్రామాలకు 100 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసిన సమ్మి గౌడ్**







అర్పణపల్లి కోలాటం టీం 2





అర్పణపల్లి కోలాటం టీం 1







ఉప్పరపల్లి కోలాటం టీం



100 మహిళా సోదరీమణులకు 100 కోలాటం చీరలు పంపిణి చేసిన సమ్మిగౌడ్ ఫౌండేషన్

## - సమ్మయ్య గౌడ్ చిలువేరు







అమీనాపురం కోలాటం టీం



**కేసముద్రం వెలుతురు సెప్టెంబర్ 28:** తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ పండుగను పురస్కరించుకొని కోలాటాలు వేయనున్న మహిళలకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ తరపున ఫౌండేషన్ వ్యవస్థాపకులు,కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ చీరలను అందజేశారు..కేసముద్రం మండలంలోని, ఉప్పరపల్లి,అర్పణ పల్లి, అమీనాపురం గ్రామాలకు చెందిన100 మంది కోలాటం మహిళా సోదరీమణులకు ఎసల్ల సత్యనారాయణ, చాగంటి రాము,పబ్బతి సారంగం,మోడెం రాజుహరిణి,ఎర్రంశెట్టి అశోక్ ల ఆధ్వర్యంలో తమకు ఏకరూప చీరలు కావాలని మండల నాయకులు గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ ను అడుగగా ఆడబిడ్డలందరికీ అన్నలా అండగా ఉంటానని వారికి ఇచ్చిన మాటకు కట్టుబడి సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని చీరలను అందజేశారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ... ఆడబిడ్డలందరూ తనకు అక్క చెల్లెళ్ళు అని, వారిని తన తోబుట్టువులుగా భావించి అడగగానే చీరలను అందజేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని,నా అనేవారికి ఏ విషయంలోనైనా తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, ఆనందం లోనే కాదు ఆపదలో కూడా అండగా ఉంటానని తెలిపారు.ఈ సందర్భంగా కోలాటం మహిళలు మాట్లాడుతూ... అన్న మీ గొప్ప మనసుకు మీ ఔన్నత్యానికి మేము కృతజ్ఞతగా ఉంటామని, ఒక అన్నగా, ప్రతి కుటుంబానికి కొడుకులా మీరు మండల కేంద్రంలో అందిస్తున్న సేవలు మరువలేనివని, మీ ఆశయాలకు మేము ఎల్లవేళలా అండగా నిలుస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎర్రంశెట్టి అశోక్, లక్కాకుల సత్యనారాయణ, ఎసల్ల సత్యనారాయణ,చాగంటి రాము, మోడెం రాజు, పబ్బతి సారంగపాణి, కట్టన్న,విజేందర్ గౌడ్,గంధసిరి వెంకట్,రాజా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేష్ యాదవ్ సేవలు ఎనలేనివి.



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 28**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్నపేట మండల నీర్నెముల గ్రామ మాజీ సర్పంచ్ కీ !! శే !! తిరుగుడు వెంకటేష్ యాదవ్ 15 వ వర్ధంతి సందర్భంగా వారి సమాధి వద్ద పూలమాలవేసి ఘన నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించి అనంతరం కాంగ్రెస్ పార్టీ నీర్నెముల గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల నరసింహ యాదవ్ మాట్లాడుతూ వారి సేవలు మరువలేవని ప్రజలమన్ననలు పొందిన మహా నేతగా కీర్తి గడించారు. అని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలకుంట్ల రాజు, నోముల ప్రవీణ్, ఆవుల పర్వతాలు, ఆవుల క్రాంతికుమార్, నోముల చిరంజీవి,స్వామి సామాజిక కార్యకర్త నోముల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఇండోర్ స్టేడియంలో అండర్ 14 యండి ఉమర్, అండర్ 17 రవి బ్రాంజ్ మెడల్స్ సాధించారు.

**- అభినందించిన రామన్నపేట ఎస్సై డి.నాగరాజు**



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 28**

నిన్న అనగా శనివారం 27.09.2025 న నల్గొండ, ఇండోర్ స్టేడియంలో 2025-2026 ఉమ్మడి నల్లగొండ జిల్లా 69 వ SGF తైక్వాండో బాల బాలికల సెలక్షన్స్ జరిగాయి. రామన్నపేట మండల కి చెందిన యండి. ఉమర్ అండర్ 14 బాలు రవి భాగంలో, బ్రాంజ్ మెడల్ మరియు మినుముల అభినయ్ అండర్ 17 బాలుర విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించారు. వీరికి స్థానిక ఎస్సై డి. నాగరాజు మెడల్స్ అందజేసి అభినందిచారు. జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ప్రోచహించారు. ఈ కార్యక్రమంలో కోచ్ పనింద్ర కుమార్ లు ఉన్నారు.

# చౌటుప్పల్ లో మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించిన బిజెపి నాయకులు



**చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 28:**

భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో 28,29,32 ,39, 40, 51 ,53, 56 బూతులలో గౌరవ భారత ప్రధానమంత్రి శ్రీ. నరేంద్ర మోదీ 126 వ, ప్రాయోజిత కార్యక్రమం(మనసులో మాట) ఈ యొక్క కార్యక్రమంలో దేశ ప్రజలనుదేశించి నరేంద్ర మోడీ గారు మాట్లాడారు ఈరోజు భారత స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ పుట్టినరోజు అదేవిధంగా గాయని లతా మంగేష్కర్ జన్మదినం అని గుర్తు చేశారు. భగత్ సింగ్ ఆంగ్లేయులకు వారు వారి మిత్రబృందం బందీలుగా దొరికినప్పుడు మమ్మల్ని ఉరి తీయొద్దు కాల్చి చంపండి అని వారికి లేఖ రాశారు భగత్ సింగ్ ధైర్య సాహసలకు ఇదొక నిదర్శనం అదేవిధంగా లతా మంగేష్కర్ ఎన్నో జాతీయ గీతాలను ఆలపించి దేశ ప్రజలకు తన యొక్క గాంధార్వాన్ని వినిపించారు దుర్గామాత నవరాత్రులు ప్రతి భారతీయులు జరుపుకుంటున్నారు. సముద్రంలో 50 వేల కిలోమీటర్లు గాలి వేగంతో ప్రయాణించిన లెఫ్టినెంట్ కమాండర్ రూప, లెఫ్టినెంట్ కమాండర్ దిల్న, లను అభినందించారు. దేశ ప్రజలకు దసరా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఆర్ఎస్ఎస్ 1925 స్థాపించి ఈ దసరాకు 100 సంవత్సరాలు పూర్తయితున్న సందర్భంగా ఆర్ఎస్ఎస్ ఎంతో అద్భుతమైనది అపూర్వమైనది అంతే ప్రేరణాత్మకమైనది నేటికీ వందేళ్ళ క్రితం రాష్ట్రీయ స్వయంసేవ సంఘం స్థాపించినప్పుడు దేశం శతాబ్దాల నాటి బానిసత్వపు సంఘాలలో బంధించబడి ఉంది శతాబ్దాలనాటి ఈ బానిసత్వం మన స్వాభిమానానికి ఆత్మవిశ్వాసానికి లోతైన గాయాన్ని చేసింది ప్రపంచంలోకెల్లా ప్రాచీన నాగరికత ముందు తన ఉనికిని తాను తెలుసుకోవాల్సిన ఆపద ఎదురైంది దేశ ప్రజలు అందువల్ల దేశ స్వాతంత్రంతో పాటుగా దేశం ఆలోచన బానిసత్వం నుంచి కూడా విముక్తిని పొందాల్సిన అవసరం కూడా ముఖ్యంగా మారింది ఇంతలో పరమ పూజ్యులైన డాక్టర్ హెడ్గేవర్ గారు ఈ విషయంలో ఆలోచన మొదలుపెట్టారు అని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో చౌటుప్పల పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ మాన్ కి బాత్ చౌటుప్పల్ మున్సిపల్ కన్వీనర్ రమణగోని శంకరయ్య, సీనియర్ నాయకులు దూడల బిక్షం గౌడ్ గుజ్జుల సురేందర్ రెడ్డి ఊడుగు వెంకటేశం గౌడ్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి ఉడుగు యాదయ్య గౌడ్ కడారి ఐలయ్య పర్నే శ్రీనివాస్ రెడ్డి కొండాపురం దుర్గయ్య తూర్పునూరి నరసింహ పర్నే శేఖర్ రెడ్డి జి.వెంకట్ రెడ్డి పి. అంజిరెడ్డి పి. మహేశ్వర్ రెడ్డి బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్ ఇటికాల దామోదర్ రెడ్డి పి.సంతోష్ రెడ్డి బి . లింగస్వామి బి. గణేష్ శివశంకర్ బత్తుల మహేష్ తదితరులు పాల్గొన్నారు



# ఆరవ రోజూ మహా చండీ అవతారం లో దర్శనం ఇచ్చిన అమ్మావారు

**తిరుమలగిరి సాగర్ వెలుతురు సెప్టెంబర్ 28:** దేవి నవరాత్రి ఉత్సవాలల్లో భాగంగా ఏడవ రోజూ దుర్గ మాతను మహా చండీ అవతారం లో ప్రధాన అర్చకులు చిలకమర్రి మురళీధర చార్యులు హరిప్రియ దంపతులు అలంకరించారు. ఆదివారం మండల కేంద్రంలోని గ్రేట్ వే స్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్న దేవి ఉత్సవాలల్లో కాతోజు రవి చారీ జ్యోతి మునగాల కరుణాకర్ కవిత దంపతులచే చండీ మత కి పంచామృతాళాచే అభిషేకించి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో గోపి కృష్ణ గోపి నాథ్ రెడ్డి ప్రశాంత్ నితిన్ బ్రహ్మాం సంపత్ చెన్నకేశవ రెడ్డి సందీప్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ గ్రూప్-2 తుది ఫలితాలు విడుదల

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 28:**

తెలంగాణలో గ్రూప్-2 ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది అభ్యర్థుల నిరీక్షణకు తెరపడింది. 2022 నోటిఫికేషన్‌కు సంబంధించిన 783 గ్రూప్-2 పోస్టుల తుది ఫలితాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నేడు ప్రకటించింది. ఇందులో ఒక పోస్టు భర్తీ కాలేదు. టీజీపీఎస్సీ తాజా ప్రకటనతో ఎంపికైన అభ్యర్థుల కుటుంబాల్లో పండుగ వాతావరణం నెలకొంది. 2024 డిసెంబర్ 15, 16 తేదీల్లో జరిగిన రాత పరీక్షలకు సుమారు 2.5 లక్షల మందికి పైగా హాజరయ్యారు. ఈ ఏడాది మార్చి 11న జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసిన కమిషన్, ఆ తర్వాత ధ్రువపత్రాల పరిశీలన, వైద్య పరీక్షలు పూర్తి చేసింది. అభ్యర్థులు ఇచ్చిన ఆప్షన్లు, మెరిట్ ర్యాంకులు, రిజర్వేషన్ల ఆధారంగా తుది మెరిట్ జాబితాను రూపొందించింది. ఈ పరీక్షల్లో 600 మార్కులకు గాను అత్యధికంగా 447.08 మార్కులు నమోదైనట్లు కమిషన్ వెల్లడించింది. ఈ నోటిఫికేషన్ ద్వారా అసిస్టెంట్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్, సబ్-రిజిస్ట్రార్ గ్రేడ్-II, మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-III, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ వంటి కీలక పోస్టులను భర్తీ చేయనున్నారు. ఎంపికైన వారికి దసరా పండుగకు ముందే నియామక పత్రాలు అందజేయాలని కమిషన్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఫలితాల విడుదలపై టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం మాట్లాడుతూ, పరీక్షలు నిర్వహించిన 10 నెలల వ్యవధిలోనే తుది ఫలితాలు ఇచ్చామని, గ్రూప్-1 వివాదం లేకపోయి ఉంటే ఫలితాలు మరింత తొందరగా వచ్చేవని తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల జాబితా, కట్-ఆఫ్ మార్కుల వివరాలు అధికారిక వెబ్‌సైట్ `tspsc.gov.in` లో అందుబాటులో ఉన్నాయని, అభ్యర్థులు తమ హాల్ టికెట్ నంబర్‌తో ఫలితాలను చూసుకోవచ్చని కమిషన్ సూచించింది.

## ఆస్ట్రియా దేశంలో బతుకమ్మ సంబరాలు...





**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 28:**
ఆస్ట్రియా దేశ రాజధాని వియన్నా నగరంలో తెలుగు సంగం ఆస్ట్రియా ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఎంతో వైభవంగా నిర్వహించారు. తెలంగాణ మహిళలు సంప్రదాయ వేషధారణలో, తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ ఆడిపాడుతూ పూల సోయగం, సాంప్రదాయ గీతాల మాధుర్యం, ఆటల సందడితో వేదికను తెలంగాణ ఊరితనంతో నింపేశారు. చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ పాల్గొనడంతో పండుగ మరింత ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి భారత రాయబార కార్యాలయం ఐఎఫ్ఎస్ అధికారి నిధి ధిమన్ ముఖ్య అతిథిగా విచ్చేసి, మహిళలతో కలిసి బతుకమ్మ చుట్టూ ఆడిపాడుతూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విదేశాల్లోనూ భారతీయులు తమ మూలాలను మరువకుండా పండుగలు ఘనంగా జరుపుకోవడం నిజంగా అభినందనీయమని, ఇది తెలంగాణ సంస్కృతి వైభవానికి ప్రతిబింబమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గాజుల పండుగను కూడా ప్రత్యేకంగా జరిపారు. పూల వాసన, పాటల మాధుర్యం, భక్తి, ఉత్సాహం అన్ని కలసి ఆస్ట్రియాలో బతుకమ్మ సంబరాలను మరపురాని జ్ఞాపకంగా నిలిపాయి. బతుకమ్మ పూల పండుగ కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాక, మన సంస్కృతిని, మన మూలాలను ఎక్కడ ఉన్నా మనతోనే ఉంటాయని గుర్తు చేసే ఆధ్యాత్మిక చిహ్నమని ప్రవాస భారతీయులు సంతోషం వ్యక్తం చేశారు.

## కరెంట్ బిల్లులే లేవు, పైగా నెలనెలా ఆదాయం..

## దక్షిణ భారతదేశంలోనే తొలి సోలార్ గ్రామంగా సీఎం రేవంత్ సొంతూరు!

**- సీఎం రేవంత్ రెడ్డి సొంతూరు కొండారెడ్డిపల్లికి అరుదైన ఘనత**

**- దక్షిణ భారతంలోనే తొలి 100% సోలార్ గ్రామంగా గుర్తింపు**

**- ప్రతి ఇంటికీ నిరంతర విద్యుత్.. కరెంట్ బిల్లులకు శాశ్వతంగా చెక్**

**- గ్రిడ్‌కు విద్యుత్ అమ్ముతూ నెలనెలా లక్షల్లో ఆదాయం ఆర్జన**

**- ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో విజయవంతమైన ప్రాజెక్టు**

**- గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఇదొక ఆదర్శ నమూనా**

**నాగర్‌కర్నూల్ , వెలుతురు సెప్టెంబర్ 28 2025:**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత గ్రామమైన నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి ఇప్పుడు విద్యుత్ విషయంలో స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా, యావత్ దక్షిణ భారతదేశంలోనే తొలి సంపూర్ణ సౌర గ్రామంగా రికార్డు సృష్టించింది. ఈ ఘనత సాధించిన రెండో భారతీయ గ్రామంగా కూడా నిలిచింది. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన హరిత ఇంధన పథకంలో భాగంగా ఈ ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేశారు. గ్రామంలోని 514 ఇళ్లు, 11 ప్రభుత్వ భవనాలకు సౌర ఫలకాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే 480 ఇళ్లపై 3 కిలోవాట్ల సామర్థ్యం గల రూఫ్‌టాప్ ప్యానెళ్లను, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలపై 60 కిలోవాట్ల సోలార్ యూనిట్లను బిగించారు. ప్రతి ఇంటికి నెలకు 360 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుండటంతో, గ్రామస్థులకు నిరంతరాయ విద్యుత్‌తో పాటు నెలవారీ బిల్లుల భారం పూర్తిగా తప్పిపోయింది. ఈ ప్రాజెక్టు ప్రత్యేకత కేవలం విద్యుత్ స్వయం సమృద్ధితోనే ఆగిపోలేదు. గ్రామ అవసరాలు తీరగా మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు సరఫరా చేస్తూ గ్రామస్థులు ఆదాయం కూడా పొందుతున్నారు. యూనిట్‌కు రూ. 5.25 చొప్పున అమ్ముతూ, కేవలం సెప్టెంబర్ నెలలోనే లక్ష యూనిట్ల విద్యుత్‌ను విక్రయించి దాదాపు రూ. 5 లక్షలు సంపాదించారు. దీంతో గ్రామస్థులు హరిత పారిశ్రామికవేత్తలుగా మారారని అధికారులు చెబుతున్నారు. మొత్తం రూ. 10.53 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును తెలంగాణ పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (టీజీరెడ్కో) పూర్తి చేసింది. దీనికి కేంద్ర ప్రభుత్వం రూ. 3.56 కోట్ల సబ్సిడీ అందించగా, ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థ సీఎస్ఆర్ నిధుల కింద రూ. 4.09 కోట్లు సమకూర్చింది. మౌలిక వసతుల కోసం మరో రూ. 2.59 కోట్లు ఖర్చు చేశారు. ప్రభుత్వ దార్శనికత, కార్పొరేట్ మద్దతు, ప్రజా భాగస్వామ్యంతో గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అద్భుతాలు సృష్టించవచ్చో కొండారెడ్డిపల్లి నిరూపిస్తోందని అధికారులు పేర్కొంటున్నారు. ఇది కర్బన ఉద్గారాలను తగ్గించి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేసే దిశగా ఒక చారిత్రక మైలురాయి అని వారు అభివర్ణించారు.

## కరూర్ లో విజయ్ సభలో తొక్కిసలాట..

### 40కి చేరిన మృతుల సంఖ్య

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 28:**
తమిళనాడులో నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ నిర్వహించిన రాజకీయ సభలో జరిగిన ఘోర తొక్కిసలాట ఘటన తీవ్ర రాజకీయ, న్యాయపరమైన మలుపు తీసుకుంది. 40 మంది ప్రాణాలు బలిగొన్న ఈ విషాదంపై స్వతంత్ర, పారదర్శక విచారణ జరిపించాలని కోరుతూ స్వయంగా విజయ్ పార్టీయే మద్రాస్ హైకోర్టును ఆశ్రయించడం గమనార్హం. ఈ ఘటనపై తమ పార్టీ దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం మధ్యాహ్నం 2:15 గంటలకు మద్రాస్ హైకోర్టు మదురై ధర్మాసనం అత్యవసరంగా విచారించనుందని టీవీకే డిప్యూటీ జనరల్ సెక్రటరీ సి.టి.ఆర్. నిర్మల్ కుమార్ ఆదివారం మీడియాకు తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతూ జస్టిస్ ఎం. దండపాణి నివాసంలో తమ న్యాయవాదుల బృందం అత్యవసరంగా ఈ విషయాన్ని ప్రస్తావించినట్లు ఆయన వివరించారు. జనసందోహం నిర్వహణ, భద్రతా ఏర్పాట్లలో జవాబుదారీతనాన్ని నిర్ధారించేందుకు స్వతంత్ర విచారణ అవసరమని కోర్టుకు విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. శనివారం సాయంత్రం కరూర్ లోని వేలుసామిపురంలో జరిగిన ఈ బహిరంగ సభలో తొక్కిసలాట చోటుచేసుకుంది. విజయ్ ప్రసంగాన్ని వినేందుకు వేలాదిగా జనం ఉదయం నుంచే తీవ్రమైన ఎండలో వేచి ఉన్నారు. అయితే, సరైన ఆహారం, నీరు, వైద్య సదుపాయాలు లేకపోవడం, విజయ్ రాక ఆలస్యం కావడంతో జనం ఒక్కసారిగా వేదిక వద్దకు చొచ్చుకురావడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో ఇరుకైన దారుల్లో తొక్కిసలాట జరిగి ఊపిరాడక, కాళ్ల కిందపడి అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 9 మంది చిన్నారులు, అధికశాతం మహిళలు ఉన్నారు. మరో 60 మందికి పైగా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్, రిటైర్డ్ జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలో జ్యుడీషియల్ కమిషన్‌తో విచారణకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు, గాయపడిన వారికి రూ.లక్ష చొప్పున పరిహారం ప్రకటించారు. అయితే, ప్రతిపక్ష నేత, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి పళనిస్వామి ఇది ప్రభుత్వ భద్రతా వైఫల్యం వల్లే జరిగిందని, ఇది మానవ తప్పిదమని తీవ్రంగా ఆరోపించారు. మృతుల సంఖ్య పెరుగుతుండటం, ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో, న్యాయస్థానం జోక్యంతో ఈ ఘటనపై రాబోయే రోజుల్లో రాజకీయ వేడి మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.

## వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 28:**
వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ నిరంజనాచారి పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ మంకమ్మతోట శాఖ ఆధ్వర్యంలో స్థానిక సాయి మానేర్ స్కూల్ లో విజయదశమి ఉత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్తగా మాననీయ జిల్లా సంఘచాలక్ నిరంజనాచారి పాల్గొని ఆయన ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం





జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. ఎన్నో విదేశీ శక్తులు మన దేశ ఐక్యతను దెబ్బ తీయాలని అలాగే మన అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తున్నాయి. సామాజిక పరివర్తన మరియు దేశ అభివృద్ధి కొరకు భారతీయులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం , పర్యావరణ పరిరక్షణ, మరియు పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రోడ్డు స్వప్నాలు శాఖలో పని చేసి రిటైర్ అయిన ఎరుకల రమేష్, పురప్రముఖులు, మరియు స్వయంసేవకులు పాల్గొన్నారు.

## మాతృభూమి సేవ కోసమే ఆర్ఎస్ఎస్

**జిల్లా ప్రచార ప్రముక్ గీకూరి శ్రీనివాస్ జి.**



**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 28:**
భారతదేశాన్ని ఆర్ఎస్ఎస్ మాతృభూమిగా భావిస్తుందని , మాతృభూమి సేవకోసమే వందేళ్లుగా ఆర్ఎస్ఎస్ నిరంతరం పనిచేస్తుందని జిల్లా ప్రచార ప్రముక్ గీకూరి శ్రీనివాస్ జి తెలిపారు.తిమ్మాపూర్ ఖండ విజయదశమి ఉత్సవము ఆదివారం రోజున మహత్మ నగర్ లో గల శ్రీ తపాల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో జరిగింది. ఈ ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ సంఘం ప్రారంభించి ఈ విజయదశమికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతుందన్నారు. డాక్టర్ హెగ్డేవార్ 16 మంది బాలలతో నాగపూర్ కేంద్రంగా ప్రారంభించిన రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ నేడు దేశవ్యాప్తంగా విస్తరించిందన్నారు. దేశంలోని అన్ని జిల్లాలు , మండలాలు, గ్రామాలలో ఆర్ఎస్ఎస్ శాఖలు కొనసాగుతున్నాయని , కోట్లాదిమంది స్వయం సేవకులు నిరంతరం సమాజ , దేశసేవ కోసం పనిచేస్తున్నారని తెలిపారు. ఈ వంద సంవత్సరములలో భాగంగా పంచ పరివర్తన్ దేశానికి ఎంతో అవసరమని ఆర్ఎస్ఎస్ భావిస్తుందన్నారు. అందులో భాగంగా సామాజిక సమరసత, ప్రకృతి పర్యావరణ, కుటుంబ ప్రబోధన్, పౌర విధులు, స్వదేశీ లను వివరించే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ శతాబ్ది ఉత్సవంలో భాగంగా స్వయం సేవకులు తమ తమ ప్రాంతాలలో పంచ పరివర్ధన్ కార్యక్రమాలను విజయవంతంగా చేపడుతున్నారని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథి ఆధ్యాత్మిక గురూజీ , శ్రీ గోకులం గోశాల వ్యవస్థాపకులు రాకాడి మాట్లాడారు. ప్రోగ్రాంలో భాగంగా ఆయుధ పూజ, అందరికీ "షమ్మీ బంగారం" అందించారు. ఈ కార్యక్రమంలో ఖండ కార్యవహ ఆవుల కుమార్ జి, ఖండ శరీరక్ ప్రముఖ్, కొయ్యడ రవిచంద్ర, ఖండ వ్యవస్థ ప్రముఖ్ కొంటు సంపత్, ఖండ సేవా ప్రముఖ్ గాజుల అజయ్, రావుల సత్యనారాయణ, మురళి,తిమ్మాపూర్ ఉపమండలం ప్రముఖ్ కన్నం సాయి కృష్ణ , స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.



## భూమయ్య చిరునవ్వు పలకరింపు పనులను మైమరిపింపజేస్తాయి

### - ఎమ్మెల్యే పాయల్ శంకర్





**ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 28:**
పదవీ విరమణ చేస్తున్న ఎంపీడీవో (MPDO) భూమయ్య ఎక్కడ ఎప్పుడు కలిసినా చిరునవ్వుతో పలకరిస్తే మనం ఆయన వద్దకు వెళ్లిన పనులను సైతం మరిచిపోయే విధంగా చేసేవని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ సమయంలో బదిలీలు, అనంతరం పదవీ విరమణ సహజమని పేర్కొన్నారు. ఆదివారం జరిగిన మావల మండలం ఎంపీడీవో ఆకుల భూమయ్య పదవి విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పదవి విరమణ పొందుతున్న భూమయ్యను శాలువా పూల బొకేతో సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... భూమయ్యకు తనకు గత 30 ఏళ్ల నుండి అనుబంధం ఉందని, ఆయన ఎక్కడ ఏ హోదాలో ఉన్న నిబద్ధతతో పని చేసేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం భూమయ్యను చూస్తే పదవీ విరమణ పొందే అధికారిగా లేరని మరో కొన్ని సంవత్సరాలు సైతం పని చేసే విదంగా ఉత్సాహంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్‌లో కేటీఆర్ కొత్త అస్త్రం..

### ఇంటింటికీ 'కాంగ్రెస్ బాకీ కార్డులు' పంపిణీ

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ వినూత్న ప్రచారం**

**కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులకు బదులుగా 'బాకీ కార్డులు' పంపిణీ**

**ఇంటింటికీ తిరిగి కార్డులు పంచుతున్న కేటీఆర్**

**నెరవేర్చని హామీలతో ప్రజలకు కాంగ్రెస్ బాకీపడిందని విమర్శ**

**ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపు**

**ప్రభుత్వ పాలనపై తీవ్ర స్థాయిలో ఫైర్**



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 28:**
జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో అధికార కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బీఆర్ఎస్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పంపిణీ చేసిన 'గ్యారెంటీ కార్డుల'కు బదులుగా.. ఇప్పుడు బీఆర్ఎస్ 'కాంగ్రెస్ బాకీ కార్డులు' పేరుతో ప్రజల్లోకి వెళుతోంది. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం స్వయంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, ఇంటింటికీ తిరిగి ఈ కార్డులను పంపిణీ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట, సమతా కాలనీలలో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఇతర నేతలతో కలిసి కేటీఆర్ విస్తృతంగా పర్యటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మోసపూరిత హామీలను గుర్తుచేసేందుకే ఈ ప్రచారం చేపట్టామని కేటీఆర్ తెలిపారు. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన ప్రజలను కోరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వంద రోజుల్లో నెరవేరుస్తామన్న హామీలను 700 రోజులు గడిచినా కాంగ్రెస్ పట్టించుకోలేదని తీవ్రంగా విమర్శించారు. "మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామన్న పథకం కింద ప్రతి మహిళకు ప్రభుత్వం రూ. 55,000 బాకీ పడింది. అలాగే, వృద్ధులకు రూ. 4,000 పింఛను పథకం కింద ఒక్కొక్కరికి రూ. 44,000 అప్పు ఉంది. ఈ అప్పులన్నింటినీ గుర్తు చేయడానికే ఈ బాకీ కార్డుల ఉద్యమం" అని వివరించారు. పర్యటనలో భాగంగా స్థానికులు తమ సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకొచ్చారని బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పారిశుద్ధ్యం లోపించిందని, చెత్త పేరుకుపోతోందని, మురుగునీరు నిలిచిపోతోందని, కరెంట్ కోతల వల్ల ఇన్వర్టర్లు కొనుక్కోవాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేసినట్లు పేర్కొన్నాయి. వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని కేటీఆర్ హామీ ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కేటీఆర్, కాంగ్రెస్ పాలన తీరుపై విరుచుకుపడ్డారు. "ప్రస్తుత నగరం వరదల్లో మునిగిపోతుంటే, ప్రజలు దోమలతో బాధపడుతుంటే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఫ్యూచర్ సిటీ' పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు" అని ఆయన ఎద్దేవా చేశారు. నిధుల కొరతపై మహబూబ్‌నగర్, ఎల్లారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేలే స్వయంగా ఆందోళన వ్యక్తం చేయడమే వారి పాలనకు నిదర్శనమని అన్నారు. దివంగత మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అర్ధాంగి సునీతను ఆశీర్వదించి గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.

## జీఎస్టీ తగ్గుదలతో వినయోగదారులపై తగ్గిన భారం

### - ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 28:**
స్వదేశీ సంస్కరణల మూలంగా వినియోదారులపై జిఎస్టి తగ్గిందని, దీంతో పేద మధ్యతరగతి వర్గాలకు ఊరట కలిగిందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు అన్నారు. ఆదివారం బిర్లా ఓపస్ పెయింట్స్ గ్యాలరీ, శ్రీ దుర్గా ట్రేడర్స్ దుకాణ సముదాయాన్ని ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్తక వ్యాపార రంగంలో భారతదేశం వృద్ధిరేటును పెంచుకోవడమే గాక, ఆర్థిక సంస్కరణలు పేద మధ్య తరగతి వినియోగదారులకు ఊరట కలిగిస్తున్నాయన్నారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ అనేక వస్తువులపై జిఎస్టి భారం తగ్గించడంతో ధరలు కూడా తగ్గుముఖం పట్టి అన్నారు. ఈ కార్యక్రమంలో ఓం ప్రకాష్ అగర్వాల్ మేఘరాజ్, దినేష్ మాటోలియా, గజానంద్ విజయ్ .అగర్వాల్, రమేష్ శర్మ, బజరంగ్ లాల్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.










## ఆట మైదానంలో 'ఆపరేషన్ సిందూర్'... ఇక్కడ కూడా మనదే గెలుపు

- టీమిండియా విక్టరీపై ప్రధాని మోదీ స్పందన
- ఆసియా కప్ విజేత టీమిండియా
- ఫైనల్లో పాకిస్థాన్ పై అద్భుత విజయం
- భారత క్రికెట్ జట్టుకు ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు
- తన అభినందనల్లో 'ఆపరేషన్ సిందూర్' అనే పదాన్ని ప్రస్తావించిన ప్రధాని
- క్రీడా మైదానంలోనూ ఫలితం ఒక్కటేనని వ్యాఖ్య



**ఢిల్లీ వెలుతురు సెప్టెంబర్ 28:**
ఆసియా కప్ ఫైనల్లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ పై భారత క్రికెట్ జట్టు సాధించిన విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తనదైన శైలిలో స్పందించారు. టీమిండియా ఆటగాళ్లకు అభినందనలు తెలుపుతూ ఆయన చేసిన ఒక పోస్ట్ ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. తన అభినందన సందేశంలో 'ఆపరేషన్ సిందూర్' అనే పదాన్ని ప్రయోగించడం విశేషం. క్రీడా మైదానంలో భారత జట్టు చూపిన అద్భుత ప్రదర్శనను ప్రశంసిస్తూ ప్రధాని మోదీ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. "ఆట మైదానంలో ఆపరేషన్ సిందూర్.. ఎక్కడైనా ఫలితం ఒక్కటే – భారత్ విజేత!" అని ఆయన పేర్కొన్నారు. ఈ విజయం సాధించిన మన క్రికెటర్లకు అభినందనలు అంటూ తన పోస్టును ముగించారు. సాధారణంగా భారత జట్టు కీలక విజయాలు నమోదు చేసినప్పుడు ప్రధాని మోదీ అభినందనలు తెలపడం పరిపాటి. అయితే ఈసారి కాస్త వినూత్నంగా, ఒక ప్రత్యేకమైన పదాన్ని ఉపయోగించి శుభాకాంక్షలు చెప్పడం చర్చనీయాంశంగా మారింది. భారత విజయాన్ని 'ఆపరేషన్ సిందూర్' తో పోల్చడం ద్వారా గెలుపు ప్రాధాన్యతను ఆయన చెప్పకనే చెప్పారు. ఈ విజయం పట్ల దేశవ్యాప్తంగా క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తుండగా, ప్రధాని అభినందనలు జట్టులో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. దుబాయ్ లో ఆదివారం నాడు రోమాంచకంగా సాగిన ఆసియా కప్ ఫైనల్లో భారత్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన పాక్ 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌట్ అయింది. 147 పరుగుల లక్ష్యఛేదనలో భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 150 పరుగులు చేసి విజయభేరి మోగించింది. ఈ విజయంలో తెలుగు ఆటగాడు తిలక్ వర్మ 69 పరుగులతో అజేయంగా నిలిచి కీలక పాత్ర పోషించాడు.

## చైనాలో భారీ అవినీతి... మాజీ మంత్రికి మరణశిక్ష... కానీ...!

- చైనా మాజీ వ్యవసాయ మంత్రి టాంగ్ రెన్‌జియాన్‌కు మరణశిక్ష
- రూ.334 కోట్ల అవినీతికి పాల్పడినట్లు తేల్చిన కోర్టు
- విచారణకు సహకరించడంతో రెండేళ్ల పాటు శిక్ష అమలు వాయిదా
- రాజకీయాల్లో పాల్గొనకుండా జీవితకాలం నిషేధం
- అక్రమ ఆస్తులన్నీ జప్తు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం



**ఢిల్లీ వెలుతురు సెప్టెంబర్ 28:**
అవినీతిపై ఉక్కుపాదం మోపుతున్న చైనా ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. దేశ మాజీ వ్యవసాయ శాఖ మంత్రి టాంగ్ రెన్‌జియాన్‌కు మరణశిక్ష విధిస్తూ జిలిన్ ప్రావిన్స్ న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. సుమారు రూ.334 కోట్ల విలువైన లంచాలు స్వీకరించినట్లు ఆయనపై ఆరోపణలు రుజువు కావడంతో ఈ కఠిన శిక్షను ఖరారు చేసింది. అయితే, విచారణకు పూర్తిగా సహకరించినందున శిక్ష అమలును రెండేళ్ల పాటు వాయిదా వేస్తున్నట్లు కోర్టు తన తీర్పులో పేర్కొంది. వివరాల్లోకి వెళితే, టాంగ్ రెన్‌జియాన్ 2007 నుంచి 2024 మధ్య కాలంలో పలు ప్రభుత్వ ఉన్నత పదవుల్లో పనిచేశారు. ఈ సమయంలో ఆయన తన అధికారాన్ని దుర్వినియోగం చేసినట్లు తేలింది. వ్యాపార సంస్థలకు అనుకూలంగా వ్యవహరించడం, కాంట్రాక్టులు ఇప్పించడం, ఉద్యోగ నియామకాలు జరపడం వంటి పనుల కోసం భారీ మొత్తంలో లంచాలు స్వీకరించినట్లు కోర్టు నిర్ధారించింది. మొత్తం 268 మిలియన్ యువాన్ల (భారత కరెన్సీలో సుమారు రూ.334 కోట్లు) విలువైన నగదు, ఆస్తులు, ఇతర విలువైన వస్తువులను ఆయన లంచాల రూపంలో తీసుకున్నట్లు విచారణలో వెల్లడైంది. విచారణ సమయంలో టాంగ్ తన నేరాలన్నింటినీ అంగీకరించారు. మరణశిక్షతో పాటు, టాంగ్ రెన్‌జియాన్‌పై మరిన్ని కఠిన చర్యలకు కోర్టు ఆదేశించింది. ఆయన రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనకుండా జీవితకాలం నిషేధం విధించింది. ఆయన వ్యక్తిగత ఆస్తులన్నింటినీ పూర్తిగా జప్తు చేయాలని, అవినీతి ద్వారా సంపాదించిన సొమ్మును ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని స్పష్టం చేసింది. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ 2012లో అధికారం చేపట్టినప్పటి నుంచి అవినీతి నిర్మూలనే లక్ష్యంగా కఠిన చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. చిన్న స్థాయి ఉద్యోగుల నుంచి అత్యున్నత స్థాయి అధికారుల వరకు అవినీతికి పాల్పడిన ఎవరినీ వదిలిపెట్టడం లేదు. టాంగ్ రెన్‌జియాన్‌పై తీసుకున్న ఈ చర్య కూడా ఆ పోరాటంలో భాగమేనని అక్కడి మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ తీర్పు చైనాలో అవినీతికి పాల్పడే వారికి గట్టి హెచ్చరికగా నిలుస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## విదేశీ వృత్తి నిపుణులకు కెనడా ఆహ్వానం.. ప్రధాని మార్క్ కార్నే

**టొరొంటో, సెప్టెంబర్ 28 వెలుతురు:**
హెచ్–1బీ వీసా ఫీజులను భారీగా పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని కెనడా తనకు అనుకూలంగా మలుచుకునే ఆలోచన చేస్తున్నది. విదేశీ వృత్తి నిపుణులను తమ దేశంలోకి ఆహ్వానం పలికేందుకు కెనడా ప్రభుత్వం సుముఖంగా ఉందని ఆ దేశ ప్రధాని మార్క్ కార్నే తాజాగా ప్రకటించారు. లండన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, 'హెచ్–1బీ వీసాలు పొందినవారిని ఆకర్షించేందుకు ఎక్కువ అవకాశాలున్నాయి. నేను దీనిని మరింత సులభతరం చేయబోతున్నా' అని అన్నారు. విదేశీ వృత్తి నిపుణులకు కెనడాలో ప్రవేశం కల్పించే ప్రతిపాదనలపై తమ ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్టు కార్నే చెప్పారు.

## అంబర్‌పేట్ ప్రజల సమస్యలకై కాలేరు వెంకటేష్ ఎమ్మెల్యే పోరాటం

# రాజకీయాతీత ప్రజాసేవా దృక్పథం..!



**మన్నారం నాగరాజు**
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

*అంబర్‌పేట్ నియోజకవర్గం ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదుర్కొంటున్న సమస్యల్లో ముఖ్యమైనది మూసి నది పరివాహక ప్రాంతంలో నివసించే పేదల జీవన సమస్య. ప్రతి వర్షాకాలంలో వరదల భయం, కాలువల్లోకి వచ్చే మురుగు, రోడ్ల దుస్థితి, ఇళ్లలోకి ఉప్పొంగి వచ్చే నీరు వంటివి అక్కడి ప్రజలకు శాశ్వత కష్టాలుగా మారాయి. పెద్ద పెద్ద ప్రాజెక్టులు, కొత్త కొత్త వాగ్దానాలు వినిపించినా, మూసి సమస్యకు సరైన పరిష్కారం రాకపోవడం వలన ప్రజలు ప్రభుత్వాలపై నమ్మకం కోల్పోయే స్థితికి చేరుకున్నారు. అలాంటి సమయంలో ప్రజలతో భౌతికంగా ఉండి, వారి ఇబ్బందులను తమ సొంత కుటుంబం సమస్యలుగా భావించి, తన వంతు సాయం చేయడానికి ముందుకు వచ్చినవారు అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్.*

ఇటీవల జరిగిన ఒక ఘటనలో మూసి నది ఉధృతంగా ప్రవహించి పరివాహక ప్రాంతాల్లోని అనేక ఇళ్లలోకి నీరు చేరింది. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు రాత్రివేళల్లోనే ఇబ్బందులు పడుతూ రోడ్లపైకి వచ్చి వానలో తడుస్తూ గడపాల్సి వచ్చింది. ప్రభుత్వ యంత్రాంగం అక్కడికక్కడ చురుగ్గా పని చేయకపోవడంతో ప్రజల్లో భయాందోళనలు ఎక్కువయ్యాయి. ఆ సమయంలో కాలేరు వెంకటేష్ ఎమ్మెల్యే స్వయంగా ఆ ప్రాంతానికి వెళ్లి ప్రజలతో కలిసి నిలబడ్డారు. ఇళ్లలోంచి బయటకు వచ్చిన వారికి ఆహారం, బట్టలు, దుప్పట్లు, తలదాచుకునే సదుపాయం వంటి వాటిని తన సొంత డబ్బుతో అందించి ఆదుకున్నారు. ఇది కేవలం ఒక ఎమ్మెల్యే చేస్తున్న పనిగా కాకుండా, పక్కింటి మనిషిలా, కుటుంబ సభ్యుడిలా ముందుకు వచ్చి చేసిన సాయం కావడం ప్రజల్లో విశేష గౌరవాన్ని తెచ్చిపెట్టింది.

ప్రజలు సాధారణంగా నాయకుల దగ్గర నుంచి పెద్ద పెద్ద హామీలను వింటారు. కానీ ఆచరణలో అలాంటి సాయం వెంటనే దొరకదు. ఈసారి మాత్రం పరిస్థితి వేరుగా మారింది. కాలేరు వెంకటేష్ ఎలాంటి రాజకీయ రంగు లేకుండా, "మేము ఎవరిని ఓటు వేశాం, ఏ పార్టీకి చెందినవాళ్లం" అనే తేడా లేకుండా అందరినీ ఆదుకోవడం ప్రజలకు కొత్త అనుభూతి కలిగించింది. ఆయన చెబుతున్న ఒక మాట చాలా మందిని కదిలించింది – "మీ కష్టాలు నా కష్టాలు, నేను మీ ఎమ్మెల్యే మాత్రమే కాదు, మీ కుటుంబ సభ్యుడిని." ఈ మాటలు విన్న వారిలో చాలామంది కన్నీళ్లు పెట్టుకున్నారు. ఎందుకంటే వారు కోరుకుంటున్నది అదే – సమస్యల సమయంలో ఒక మనసారా తోడుగా నిలబడు నాయకుడు.

ఈ చర్య ఆయనను కేవలం ఒక రాజకీయ ప్రతినిధి కాకుండా నిజమైన ప్రజాసేవకుడిగా నిలబెట్టింది. ప్రజల మనసుల్లో విశ్వాసం పెంచింది. సాధారణంగా ఈ తరహా ఘటనల్లో నాయకులు ప్రభుత్వం మీద నెపం వేసేలా మాట్లాడతారు, లేదా మీడియా ముందు పాపులారిటీ కోసం ఫొటోలు దిగుతారు. కానీ కాలేరు వెంకటేష్ మాత్రం ఆ విధంగా వ్యవహరించలేదు. ఆయన చేసిన సాయం అంతా తన సొంత వనరులతో జరిగింది. దీనిలో ఎక్కడా ప్రచార ఉద్దేశం లేదు. అందుకే అంబర్‌పేట్ ప్రజలు ఈ చర్యను మరింత హర్షణీయంగా భావించారు.

ఇదే భావం ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలోనూ వ్యక్తం చేశారు. ఇటీవల ముఖ్యమంత్రి బతుకమ్మ కుంట ప్రారంభోత్సవానికి అంబర్‌పేట్ వచ్చినప్పుడు, సాధారణంగా ఆ సందర్భంలో ఎక్కువమంది ఎమ్మెల్యేలు పార్టీ గురించి, రాజకీయ అవకాశాల గురించి మాట్లాడతారు. కానీ కాలేరు వెంకటేష్ మాత్రం వినయపూర్వకంగా, రాజకీయాలను పక్కనపెట్టి నేరుగా ప్రజల సమస్యలనే ప్రస్తావించారు. ఆయన స్పష్టంగా చెప్పారు – "అంబర్‌పేట్ ప్రజల సమస్యలే నా సమస్యలు. ముఖ్యమంత్రి గారూ, మీరు ఏ పార్టీకి చెందినవారైనా, మీరు అధికారంలో ఉన్నంతకాలం మా నియోజకవర్గ ప్రజలకు ఎదురవుతున్న మూల సమస్యలను దయచేసి పరిష్కరించండి. పేదలకు గృహాలు, మూసి సమస్యకు శాశ్వత నివారణ, రోడ్లు, కాలువలు వంటి అంశాల్లో మీ సహాయం కావాలి."

ఈ మాటలు విన్న ముఖ్యమంత్రి కూడా ఆయన వినయం చూసి ఆశ్చర్యపోయారని అక్కడి ప్రజలు చెబుతున్నారు. ఎందుకంటే సాధారణంగా ఒక ఎమ్మెల్యే సీఎం ముందర తన పార్టీని ప్రస్తావించకుండా, పేద ప్రజల సమస్యలను మాత్రమే వినిపించడం అరుదు. ఇది రాజకీయ సాంప్రదాయాలకు భిన్నం. కానీ కాలేరు వెంకటేష్ దానిని అలవాటు చేసుకున్నారు.

ప్రజలు కూడా ఆయన తీరు చూసి గర్వంగా భావించారు. ఎందుకంటే వారికి కావలసింది రాజకీయ వాదనలు కాదు, సమస్యల పరిష్కారం మాత్రమే. ఒకవేళ ఎవరైనా పార్టీని పొగడడం లేదా ప్రత్యర్థి పార్టీని విమర్శించడం చేసినా, వారికి అందులో ప్రయోజనం ఉండదు. కానీ తమ సమస్యల్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం మాత్రం తమకు మేలు చేస్తుంది. కాబట్టి ప్రజలు కూడా "ఇదే నిజమైన ప్రజా ప్రతినిధి ధర్మం" అని ఆయనను మెచ్చుకున్నారు.

ప్రజలు ఎక్కువగా హర్షిస్తున్న మరో కారణం – ఆయన తన సొంత వనరులు వినియోగించడం. సాధారణంగా చాలా మంది నాయకులు ప్రభుత్వ నిధులు వస్తేనే సహాయం చేస్తారు. కానీ కాలేరు వెంకటేష్ తన డబ్బు ఖర్చు పెట్టి ఆహారం, దుప్పట్లు అందించారు. ఒక ప్లేట్ భోజనం, ఒక దుప్పటి కూడా ఆ విపత్తు సమయంలో ఎంత విలువైనదో ప్రజలు బాగా తెలుసుకున్నారు. ఇది ఆయన హృదయంలోని మానవత్వాన్ని బయటపెట్టింది.

అంబర్‌పేట్ ప్రజలు ఇప్పుడు ఆయనపై మరింత నమ్మకం పెంచుకున్నారు. ఎందుకంటే ఆయన మాటలు కాదు, ఆయన చేతలే వారికి కనబడుతున్నాయి. "నాయకుడు అంటే ఇలాగే ఉండాలి" అనే అభిప్రాయం చాలా మంది నోట వినిపిస్తోంది. ఇది కాలేరు వెంకటేష్ వ్యక్తిత్వాన్ని మరింత బలపరుస్తోంది.

ప్రజలతో మమేకమై చేసిన ఈ సేవ, రాజకీయ నాయకత్వానికి ఒక పాఠంలా నిలిచింది. ఈ రోజుల్లో ఎక్కువ మంది ప్రజలు రాజకీయాలపై నమ్మకం కోల్పోతున్నారు. ఎందుకంటే మాటలు ఎక్కువగా, పనులు తక్కువగా ఉంటాయి. పార్టీ ప్రయోజనాలే ముందు, ప్రజల కష్టాలు తర్వాత. అటువంటి పరిస్థితిలో కాలేరు వెంకటేష్ చూపిన రాజకీయాతీత ప్రజాసేవ విధానం ఇతర నాయకులకు కూడా ఒక పాఠంలా నిలుస్తోంది.

భవిష్యత్తులో అంబర్‌పేట్ ప్రజలు కూడా ఇప్పుడు ఆయనపై మరింత ఆశలు పెట్టుకున్నారు. కేవలం మూసి సమస్య కాకుండా, గృహావసరం, మౌలిక వసతులు, విద్య, ఆరోగ్య సమస్యలు, పల్లెల్లో మురుగునీరు, బస్తీల అభివృద్ధి వంటి అనేక అంశాలలో ఆయన సీఎం దృష్టిని ఆకర్షించి శాశ్వత పరిష్కారాలు సాధించాలని కోరుతున్నారు. ప్రజల్లో "ఈ ఎమ్మెల్యే ఉంటే కనీసం మన సమస్యలు వినబడతాయి" అనే నమ్మకం పెరిగింది.

మొత్తానికి ఒక చిన్న సంఘటనలా కనిపించినా, కాలేరు వెంకటేష్ చేసిన ఈ చర్య ప్రజల్లో రాజకీయాలపై కొత్త విశ్వాసం కలిగించే సంకేతం అయింది. ప్రజలతో అర్ధరాత్రి వరకూ ఉండి, వారి సమస్యలు విని, తన సొంత డబ్బుతో సహాయం చేయడం అన్నది ఒక నాయకుడు చేయగలిగిన అత్యుత్తమ ప్రజాసేవ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు కూడా రాజకీయాన్ని పక్కన పెట్టి, ప్రజల తరఫున వినయపూర్వకంగా సమస్యలు చెబితే ప్రజాసేవ అంటే ఇదేనని ఆయన నిరూపించారు. అందుకే ఈరోజు అంబర్‌పేట్ ప్రజలు గర్వంగా చెబుతున్నారు – "మా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, నిజమైన ప్రజాసేవకుడు."

## నల్గొండ మినిస్టర్ క్యాంపు కార్యాలయం

# (ఇందిరా భవన్)లో ప్రజా దర్బార్

**తమ సమస్యలను చెప్పుకోవడానికి వచ్చిన ప్రజలను కలిసిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

**వెంటనే పరిష్కారం అయ్యే సమస్యలకు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి క్లియర్ చేయాలని చెప్పిన మంత్రి**









**నల్గొండ వెలుతురు సెప్టెంబర్ 28:**
నల్లగొండ జిల్లా కేంద్రంలోని మినిస్టర్ క్యాంప్ కార్యాలయం(ఇందిరా భవన్) లో ఆదివారం ఉదయం రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. ఉదయం నుండి మంత్రి ఇందిరా భవన్ లో ప్రజలకు అందుబాటులో ఉన్నారు. తమ సమస్యలను చెప్పుకోవడానికి వచ్చిన వారిని కలిసి మాట్లాడారు. పలువురు వృద్ధులు, మహిళలు, పట్టణానికి చెందిన పలువురు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే పరిష్కారం అయ్యే సమస్యలకు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి క్లియర్ చేయాలని ఆదేశించారు. పలు వినతులు స్వీకరించిన మంత్రి, ఆమోదయోగ్యమైన సమస్యలను వెంటనే పరిష్కరించేలా కృషి చేస్తానని వారికి భరోసా కల్పించారు.

https://epaper.velthuru.com

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత గ్రామం అయిన కొండారెడ్డి పల్లిలో అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రులు వాకిటి శ్రీహరి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు

**కొండారెడ్డి పల్లి వెలుతురు సెప్టెంబర్ 28:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత గ్రామం అయిన కొండారెడ్డి పల్లిలో అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రులు వాకిటి శ్రీహరి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వంశీకృష్ణ,రాజేష్ రెడ్డి,ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి,డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి,ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు నూతన పాలశీతలీకరణ కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పశు సంవర్ధక శాఖ, డైరీ డెవలప్మెంట్ మంత్రి వాకిటి శ్రీహరి పాడి పరిశ్రమ ద్వారా ఉద్యోగ అవకాశాలు సృష్టించడమే కాకుండా.... ఆరోగ్యకరమైన తెలంగాణను నిర్మాణం చేసుకోవడానికి అవకాశం ఉంది ఈ పరిశ్రమలో నూతన మార్పులు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాం మీ అందరి సహకారంతో నేడు కొండారెడ్డి పల్లి రోల్ మోడల్ అయింది ప్రతి నాయకునికి కొండారెడ్డి పల్లి గ్రామాన్ని మార్చాలి అని వచ్చేలా ఆలోచన చేశారు గర్వంగా చెప్పుకునేది అంటే సోలార్ విద్యుత్ వినియోగ గ్రామం మొదటిది గుజరాత్లో ఉంటే రెండవది కొండారెడ్డి పల్లి అవ్వడం అద్భుతమైన అంశం పేద బడుగు బహీనవర్గాల గురించి ఆలోచించే కాంగ్రెస్ పార్టీ,మన ముఖ్యమంత్రి గ్రామ ఇది గతంలో చూసాం ఆదర్శ గ్రామం అని గ్రామంలో ఉన్న ఇల్లులు అన్ని పడగొట్టి కట్టించని పరిస్థితి ఉండేది ఈరోజు కొండారెడ్డి పల్లి సొంత ఇల్లు పడగొట్టి రోడ్డు వేయించిన ఘనత మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిది ఇలాంటి ఆదర్శం ఉండాలి అని తెలియచేస్తున్నాను



తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన పాలశీతలీకరణ నూతన కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రులు

91.71 కోట్లతో 18 రకాల అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రులు

25 లక్షలతో నిర్మాణం చేసిన నూతన పాల శీతలీకరణ కేంద్రం

30,000 లీటర్లు పాలను శీతలీకరణ చేసేకునే సామర్థ్యం













